RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
నిజం మా నైజం
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి : 13 | సంచిక : 226 | మంగళవారం, డిసెంబర్ 30 2025, | పేజీలు - 8 | వెల : 3/-




# జనవరి 2 నుంచి 7వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్, డిసెంబరు 29 :** శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ(బిజి నెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశం జరిగింది. అసెంబ్లీ సమావేశాలపై బీఏసీ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జనవరి 2 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయిం చారు. స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన బీఏసీ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు హాజరయ్యారు. మహేశ్వర్ రెడ్డి, అక్బరుద్దీన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అసెంబ్లీ పనిదినాలు ఎజెండాను ఈ సమావేశంలో ఖరారు చేశారు.15 రోజులు సమావేశాలు జరపాలని పట్టుపట్టాం : బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు జరపాలని పట్టుపట్టామని వివరించారు. వారం రోజులు జరిపి మళ్లీ బీఏసీ పెడతామన్న స్పీకర్ చెప్పారన్న హరీశ్?రావు అసెంబ్లీలో పీపీటీ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని స్పీకర్? గడ్డం ప్రసాద్? కుమార్ అన్నారని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వనందుకు బహిష్కరించామని భట్టి విక్రమార్క అన్నారని హరీశ్? గుర్తుచేశారు. ఇప్పుడు మీరు(కాంగ్రెస్ ప్రభుత్వం) ఇవ్వకపోతే మేము బాయ్?కాట్? చేయాలా అని అడిగామన్నారు. ?32 అంశాలపై చర్చించాలని కోరాం : బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్? రెడ్డి మాట్లాడుతూ శాసనసభ సమావేశాలు కనీసం 20 రోజులైనా నిర్వహించాలని కోరామన్నారు. 32 అంశాలపై చర్చించాలని కోరినట్లుగా వివరించారు. జనవరి 2 నుంచి 7 వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారని వివరించారు. జనవరి 7న మళ్లీ బీఏసీ సమావేశం ఉంటుందని తెలిపారు. 2 రోజులు సమావేశాలు పెట్టి చేతులు దులుపుకోవటం సరికాదని వివరిం చారు.అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం : తొలి రోజు శాసన సభ సమావేశాల సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానాలను శాసనసభ స్పీకర్ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులందరూ సంతాపాన్ని తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ వద్దకు సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా అని పలకరించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, కోమటిరెడ్డి ఆయనను పలకరించి గౌరవ సూచకంగా అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి నందినగర్?లోని ఇంటికి

## హరీశ్‌రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు



**హైదరాబాద్, డిసెంబరు 29 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు (సోమవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాగునీటి జలాలపై చర్చ జరిగింది. చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు దిగజారుడు మాటాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్‌లో తానే మాస్టర్‌నని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. హరీశ్‌రావుకు అంత అహంకారం ఎందుకు? అని ప్రశ్నించారు.ఎవరి హయాంలో ఏం జరిగిందో అంతా బయట పెడతామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తాము 90టీఎంసీలు డిమాండ్ చేశామని చెప్పుకొచ్చారు. తాము 45 టీఎంసీలు మాత్రమే అడిగామని హరీశ్‌రావు దుష్ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ బతుకుతోందని ఎద్దేవా చేశారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ.. అదే నిజం అవుతుందనుకుంటున్నారని మండిడ్డారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఓ పేరాగ్రాఫ్‌ను అవుటాఫ్ కాంటెక్స్ట్ తీసుకొస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా తానెందుకు లేఖ రాస్తా? అని ప్రశ్నించారు. సీడబ్ల్యూకి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని.. కృష్ణా బేసిన్‌పై అసెంబ్లీలో ప్రెజెంటేషన్‌కు తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణం పనులకు డెడ్‌లైన్ పెట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## 21 అంశాల అజెండాగా ఏపీ మంత్రి మండలి సమావేశం



**అమరావతి, డిసెంబర్ 29:** ఏపీ మంత్రి మండలి సమావేశం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో కొత్త జిల్లాలకు సంబంధించి కీలకంగా చర్చించనున్నారు. తాజా రాజకీయ పరిణామాలు, మెడికల్ కాలేజీల టెండర్లు, పీపీపీ విధానంపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు. మొత్తం 21 అంశాలు అజెండాగా మంత్రిమండలి సమావేశం జరుగుతోంది.ఏలూరు జిల్లా నూజివీడు టౌన్‌లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మెనేజ్మెంట్ కోసం 9.96 ఎకరాలు భూమిని డైరెక్టర్, హార్టికల్చర్, సెరికల్చర్ డిపార్మెంట్‌కు 33 ఏళ్లకు లీజు ప్రాతిపదికన బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి మంత్రిమండలిలో ఆమోదం తెలుపనున్నారు. వేదాంతా లిమిటెడ్‌కు 9.88 ఎకరాలు భూమిని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లాలో ఆఫ్ షోర్ డ్రిల్లింగ్ యాక్టివీటీ కోసం మూడేళ్ల పాటు లీజుకు కేటాయిస్తూ ఈరోజు కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నారు. 37 ఎకరాలు ప్రభుత్వ భూమిని తిరుపతి రూరల్ మండలం దామినేడు గ్రామంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం ఉచితంగా అందిస్తూ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. నాబార్డు నుంచి రూ.7387.70 కోట్లు ఋణం పొందేందుకు సీఆర్డీఏకు అనుమతినిస్తూ క్యాబినెట్‌లో నేడు ఆమోదం తెలుపనున్నారు. వరల్డ్ బ్యాంక్, ఏడీబీ నిధులతో అమరావతిలో వరద నీటి పంపింగ్ స్టేషన్2 (ఉండవల్లి) నిర్మాణానికి ఎల్1 బిడ్‌కు ఆమోదం తెలుపున్నారు. రూ.443.76 కోట్ల వ్యయంతో 8400 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపింగ్ స్టేషన్ నిర్మాణం, 15 ఏళ్ల ఆపరేషన్ మెయింటెనెన్స్‌తో కాంట్రాక్ట్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

## ఉద్యోగుల బకాయిలపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ




**హైదరాబాద్, డిసెంబరు 29 :** తెలంగాణ శాసనసభ వేదికగా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అధికార, ప్రతిపక్షాల మధ్య ఆసక్తికరమైన చర్చ జరిగింది. మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉద్యోగులకు సంబంధించి మొత్తం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అంతేకాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితిపై కూడా హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన పింఛన్ బకాయిలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 39 మంది విశ్రాంత ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం పాత బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.హరీశ్‌రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు వారి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హరీశ్‌రావు మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం వదిలేసిన సమస్యలను తాము పరిష్కరిస్తున్నామని చెప్తూనే.. సభలో సభ్యులు చేసిన విజ్ఞప్తులను ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## రాష్ట్రంపై వచ్చే 2 రోజులు చలి పంజా

**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా చలి తీవ్రత మరింత పెరుగుతు ందని, కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధరణం కంటే 2 నుండి 3 తక్కువగా నమోదయ్యే అవకాశం వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే తెలంగాణలో పలు ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోతున్నాయి. ముఖ్యంగా అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఈ జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇక హైదరాబాద్, వికారా బాద్, జగిత్యాల, నిజామాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి జిల్లాలకు ఎల్లో వాతావరణ శాఖ అలర్ట్ జారీచేసింది.పెరుగుతున్న చలి దృష్ట్యా ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు అవసరం అయితేనే బయటకు రావాలని అధికారులు హెచ్చరించారు. వృద్ధులు, చిన్నారులు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వీరు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది.

## హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టివేత ఇద్దరు అరెస్ట్



**హైదరాబాద్, డిసెంబర్ 29:** నగరంలో మరోసారి డ్రగ్స్ పట్టుబడటం కలకలం రుపుతోంది. మియాపూర్‌లో 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుబడింది. మియాపూర్‌లో ఎండీఎంఏ డ్రగ్స్ విక్రయానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగంలోకి దిగిన ఎస్వోటీ మాదాపూర్ టీమ్, ముంబై నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి మియాపూర్ ప్రాంతంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో రవి, రవిలను అనే ఇద్దరిని అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి సుమారు 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ సుమారు లక్షా యాభై వేల రూపాయలుగా అంచనా వేస్తున్నారు. అరెస్ట్ అయిన ఇద్దరూ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. ప్రస్తుతం ముంబైలో నివసిస్తూ డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.హెూటల్‌లో గంజాయ్.మరోవైపు మాదాపూర్‌లోని ఓ హెూటల్‌లో గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు.... గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు హెూటల్ లో వంట మనిషి గా పని చేస్తున్న అభిలాష్ మండల్‌గా గుర్తించారు. అభిలాష్ మండల్ వద్ద నుండి ఒక లక్ష రూపాయలు విలువ చేసే ముదున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. హెూటల్‌కు వచ్చే వ్యక్తులే టార్గెట్‌గా గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సీఎం రేవంత్ తిట్లు నాకు దీవెనలే
### - కేసీఆర్‌ను అంటే మాత్రం ఊరుకోను




**హైదరాబాద్, డిసెంబర్ 29:** తెలంగాణ రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు ముదురుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేస్తున్న వ్యాఖ్యల గురించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. సీఎం తిట్లను తాను దీవెనలుగానే భావిస్తానని అన్నారు. ప్రభుత్వం చేసే తప్పులను, దోపిడీని తాను అడ్డుకుంటున్నందుకే రేవంత్ రెడ్డికి కోపం వస్తోందని ఎద్దేవా చేశారు. అయితే, తనను తిట్టినా భరిస్తాను కానీ, తెలంగాణ జాతి పిత కేసీఆర్‌ను విమర్శిస్తే మాత్రం సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వం అనవసరంగా రాద్ధాంతం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతోనే రేవంత్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు పనులను ముందుకు సాగనివ్వడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధిని శంకించలేరని, గోదావరి నీటిలో మన హక్కుల కోసమే అదనపు టీఎంసీ పనులను చేపట్టారని స్పష్టం చేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం కాల్వల టెండర్లను రద్దు చేసి ప్రాజెక్టును పక్కన పడేసిందని ఆయన విమర్శించారు.పార్టీ ఫిరాయింపులు, స్థానిక సంస్థల ఎన్నికల పైనా కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీని వదిలి వెళ్లిన నేతలను మళ్లీ చేర్చుకోవాల్సిన అవసరం లేదన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. పెద్ద పెద్ద నాయకులు పార్టీ మారినా, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అండగా నిలబడి సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ప్రజల్లో ప్రభుత్వానికి వ్యతిరేకత మొదలైందని, అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడానికి ప్రభుత్వం భయపడుతోందని వ్యాఖ్యానించారు.చివరగా, అసెంబ్లీలో కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి పలకరించడంపై స్పందిస్తూ.. రాజకీయాల్లో ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకోవడం మంచి సంస్కారమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్‌పై అందరికీ గౌరవం ఉంటుందని, అదే గౌరవం రేవంత్ రెడ్డి మాటల్లో కూడా ఉంటే ఇంకా బాగుంటుందని కేటీఆర్ సూచించారు.

## కొండగట్టుకు పవన్ కల్యాణ్ ముహూర్తం ఫిక్స్



**జగిత్యాల, డిసెంబరు 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టును సందర్శించనున్నారు. జనవరి మూడో తేదీన డిప్యూటీ సీఎం కొండగట్టుకు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది.తన పర్యటనలో భాగంగా కొండగట్టులో ఆలయ అభివృద్ధికి సంబంధించి కీలక కార్యక్రమాలను ఆయన చేపట్టనున్నారు. టీటీడీ నిధులతో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ మౌలిక వసతులు, భక్తుల సౌకర్యాలను మరింత మెరుగుపరచే దిశగా ఉండనున్నాయి.కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఏపీ రాజకీయాలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ఇదే ఆలయం నుంచి ప్రకటన చేశారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్న ఆలయానికి వస్తుండటంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొండగట్టుకు వచ్చి అంజన్న స్వామిని దర్శించుకోవడం పవన్ కల్యాణ్ విశేషంగా భావిస్తున్నారు. ఈ పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. పవన్ కల్యాణ్ రాకతో కొండగట్టు ప్రాంతంలో భక్తులు, ఆయన అభిమానుల భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో చరిత్ర సృష్టించిన అభినయ కూచిపూడి

**- రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చింతల్ డాన్స్ అకాడమీ**







**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**

చింతల్‌కు చెందిన అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక "కూచిపూడి కళా వైభవం %--% 2" కార్యక్రమంలో పాల్గొని రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అకాడమీకి చెందిన 57 మంది విద్యార్థులు ఒకే వేదికపై సమన్వయంతో, శాస్త్రీయతతో కూడిన కూచిపూడి న ృత్యాన్ని అత్యున్నత స్థాయిలో ప్రదర్శించారు. సంప్రదాయా నికి ప్రతీకగా నిలిచే న ృత్య భంగిమలు, తాళలయ సమన్వయం, భావవ్యక్తీకరణతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ అదుతే విజయానికి అకాడమీ వ్యవస్థాపకురాలు, ప్రముఖ కూచిపూడి న ృత్య గురువు కొండూరు నాగ సుధ గోపాల్ అందించిన కఠినమైన శిక్షణ, అంకితభావమే ప్రధాన కారణమని కళాభిమానులు ప్రశంసించారు. గురువు మార్గదర్శకత్వంలో శిష్యులు సాధించిన ఈ ఘనత అకాడమీకి మాత్రమే కాకుండా హైదరాబాద్ నగరానికే గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు: పీ.ఎన్.ఎన్.వి. గాయత్రి దేవి, కె. హర్షిణి, జి. మౌనిక, లోహితా రెడ్డి, నందిత తదితరులు విశేషంగా రాణించారు. ఈ విజయానికి తల్లిదండ్రులు, కళాభిమానులు, సాంస్కృతిక ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ, అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉచిత హెల్త్ క్యాంపులో పాల్గొన్న ఎమ్మెల్యేమన అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట పట్టణంలోనిఅయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారుఈ సందరరేగా క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి వైద్యులు సిబ్బందితో మాట్లాడారు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారుప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన సూచించారుఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు సహకరించిన నిర్వాహకులు వైద్య బ ృందాన్ని ఎమ్మెల్యే అభినందించారకార్యక్రమం లో మన అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు బొత్స రమణ కిరణ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు వైద్య సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉచిత హెల్త్ క్యాంపులో పాల్గొన్న ఎమ్మెల్యేమన అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట పట్టణంలోనిఅయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారుఈ సందరరేగా క్యాంపులో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి వైద్యులు సిబ్బందితో మాట్లాడారు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారుప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన సూచించారుఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు సహకరించిన నిర్వాహకులు వైద్య బ ృందాన్ని ఎమ్మెల్యే అభినందించార కార్యక్రమం లో మన అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు బొత్స రమణ కిరణ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు వైద్య సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**

పటాన్ చెరువు నియోజకవర్గం కొల్లూర్ లోని "రెడీమిక్స్ లారీ డ్రైవర్ హరి రామ్ రెడ్డి మిక్స్ లారీ ఓనర్ శంకర్, డ్రైవర్ హరి రామ్ డ్రైవర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ డ్రైవర్ హరి రామ్ కి గత రావాల్సిన జులై, ఆగస్టు, రెండు నెలల వేతనం మొత్తం 50000/- వేల రూపాయలు, వేత్తనం డ్రైవర్ రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది. పెడుతూ పంపించేవాడు, రెడీమిక్స్ లారీ డ్రైవర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, రెడీమిక్స్ కంపెనీ ఓనర్ శేఖర్ వద్దకు వెళ్లి కార్మిక డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ కి మొత్తం, రెండు నెలలు వేతనం 50 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ హరి రామ్ మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరఫున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల దీక్ష విరమణకు బయలు దేరి పలు దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్ 30/.** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అయ్యప్ప మాల ధారణ దీక్ష పూర్తి అయిన సందరరేగా దీక్ష విరమణ కోసం శబరిమల యాత్రకు రోడ్డు మార్గాన బయలు దేరి మార్గమధ్యంలోని జోగులాంబ , మహానంది, అహోబిలం, కాణిపాకం, శ్రీకాళహస్తి దేవాలయాలను సందర్శించి ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు. దేవాలయాలను సందర్శించిన సమయంలో దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించారు.

# అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

**గ్రేటర్ పరిధిలోని మండలాల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి**
**ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) బృందం**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టీ యూ డబ్ల్యూ జే (ఐజేయూ) బ ృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందరరేగా టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు ద ృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు.

**- సానుకూలంగా స్పందించిన కమిషనర్**

గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయ బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర?యం తీసుకుంటామని హామీని ఇచ్చారు.

## నూతన. కాప్ర డిసి శ్రీహరిని కలిసిన పాత్రికేయులు



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

కాప్ర మండలం గ్రేటర్ హైదరాబాద్, ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్%--%07 కు నూతనంగా డిప్యూటీ కమిషనర్ (డీసీ) గా బాధ్యతలు స్వీకరించిన శ్రీహరి ని సోమవారం స్థానిక పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా జర్నలిస్టులు సింగం రాజు, పాండు గౌడ్, మహేందర్, బాలు, హుస్సేన్, మోహన్ రెడ్డి లు శ్రీహరి ని శాలువాతో ఘనంగా సత్కరించి, కాప్రా సర్కిల్‌కు స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్‌గా చేపట్టిన నూతన బాధ్యతల్లో విజయవంతంగా ప్రజాసేవ చేయాలని ఆకాంక్షిస్తూ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# పోతరాజుపల్లి చర్చిలో నిత్యావసర సరుకులు పంపిణీ: బుడ్డ భాగ్యరాజ్





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూ(ప్రాన్ మున్సిపల్ పరిధిలో 8వ వార్డు పోతరాజుపల్లి పెంతే కోస్ట్ ఫీలదేలిపియా పార్ధనా మందిరంలో సోమవారం ఉదయం ఫాస్టర్ ఫాదర్ బెన్నీ శ్రీలత ల ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పోతరాజుపల్లి పెంతేకొస్తూ ఫిలదేలొ్రేయా చర్చిలో లయన్ చైర్మన్ బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఫాస్టర్ బెన్నీ శ్రీలత ఆధ్వర్యంలో బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గురించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం పంపిణీ చేశారు. ఈ సందరరేగా పాస్టర్ బెన్నీ మాట్లాడుతూ సంఘ సేవకులు బుడ్డ భాగ్యరాజ్ ఆయురారోగ్యాలతో ఆర్థికంగా దిన దినాభివ ృద్ధి చెంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని దీవిస్తూ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ తోపాటు లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, తిరుపతి, నాయకులు, బుడ్డ భాగ్యరాజ్ పాల్గొన్నారు.

# తన పట్టుదలే తనను గెలిపించింది

**- ఒక వైపు ఉద్యోగ బాధ్యతలు, మరో వైపు గెలవాలన్న తపనతో లిపోలీస్ శాఖలో వన్నెతెచ్చిన కలెక్టర్ గన్ మెన్ ప్రభాకర్.**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**ప్రభాకర్ గౌడ్ కలెక్టర్ (గన్ మెన్ ) అంగరక్షకుడు గా విధులు నిర్వహిస్తూనే పట్టుదల అంకుటిత దీక్ష తో కరీంనగర్ స్టేడియం లో జరిగిన 11 వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాన్ని సాధించి జిల్లా కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రభాకర్ గౌడ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శాలువాతో సత్కరించారు ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు క్రమశిక్షణ ఒకవైపు, ఏదో సాధించాలనే తపన మరొకవైపు అతని విజయం వైపు నడిపించాయని ఇదే సూర్తీ భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మరెన్నో పథకాలు సాధించి జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. పలువురు ఉద్యోగులు శుభాక్షంలు తెలిపారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా వర్కర్ ల అరెస్ట్




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అంగన్ వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తూప్రాన్ పోలీసులు భగ్నం చేశారు. ముందస్తుగా సోమవారం ఉదయం కొందరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం వారిని సొంత పూచీకతపై విడుదల చేశారు.

# సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తుల సందరరేగా ఘన్పూర్ ఆయకట్టు (వనదుర్గ ప్రాజెక్ట్) ఆయకట్టుకు సంబంధించిరబీ పంటకు సాగు జలాల అందించలేము

**- ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**సింగూరు పాజెక్టు యొక్క మరమ్మత్తుల ద ృశ్య ఘనపూర్ ఆనకట్టు (వనదుర్గ ప్రాజెక్టు) రబీ 2025-26 ఆయకట్టుకు సంభందించి సాగునీరు విడుదల చేయబడదని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వనదుర్గ ప్రాజెక్టు పరిదిలో గల కుల్చారం, మెదక్, హవేళీ ఘనపూర్ మరియు పాపన్నపేట్ మండలాలలోని ఆయకట్టు పరిధిలో గల రైతులు గమనించి సహకరించ గలరని మనవి చేశారుమరింత సమాచారం కొరకు ఆయా మండలాల్లోని ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించగలరనికోరారు.

# శంకర్ పల్లి మున్సిపల్ లో బి ఆర్ ఎస్ జెండా ఎగురవేద్దాం



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
ఆదివారం శంకర్ పల్లి మున్సిపల్ బి ఆర్ ఎస్ ముఖ్యకార్యకర్తల నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా సొసైటీ చేర్మెన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతు రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ దే నాని అన్నారు, సర్పంచ్ ఎన్నికలు అయిపోగానే ఎంపీటీసీ ఎన్నికలు అని చెప్పారు కానీ సర్పంచ్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన కూడా అధికంగా గెలవడం తో ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో వద్దు అనుకోని మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర?యం తీసుకొంది, గ్రామీణ ఓటర్లు ఇచ్చిన తీర్పుకు పది రెంట్లు ఎక్కువ ఇవ్వడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు, ప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్త ఒక సైనికునిగా పార్టీ కి పాటు పాడి బి ఆర్ ఎస్ అభ్యర్థుల ను గెలిపించుకోవాలి అని అన్నారు, ఈకార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జి గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎం చిన్న నర్సింలు,మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మాణిక్ రెడ్డి,మాజీ శంకర్ పల్లి సర్పంచ్ బి శ్రీధర్, మండల బి ఆర్ ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్,రామంతాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు

# అక్రీడేషన్లు వచ్చింది మా యూనియన్ పోరాట ఫలితమే

**- పనిచేసే చిట్టచివరి జర్నలిస్టుకు సంక్షేమం అందేలా కృషి చేస్తాం**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
మండలానికి ఒక అక్రీడేషన్ కార్డు వల్ల రంగారెడ్డి జీహెచ్ఎంసిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ మండలంతో సంభందం లేకుండా కార్డులు ఇవ్వాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి గారిని కోరిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణ.ఈ సమస్య పరిష్కారానికి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర కోశాధికారి వెంకట్ రెడ్డి, హైదరాబాద్,మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్ ,బాల్ రాజు తదితరులతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో భేటీ అయ్యారు. గత రెండేళ్లుగా నూతన అక్రీడెషన్ కార్డులు జారిచేయక పోవటంపై, ఇతర సమస్యలపై ధర్నా నిర్వహిస్తే ప్రభుత్వం వెంటనే స్పందించి, సమావేశం నిర్వహించి, అక్రీడెషన్లకు సంభందించి జీ ఓ విడుదల చేశారాని ఇది టీయూడబ్ల్యూజే విజయం అని అన్నారు.నూతన జీవో బాగుందని, అర్హులైన వారికి కార్డులు అందుతాయాన్నారు.



జీవో 252 ను సవరించాలని విజ్ఞప్తి

**- సానుకూలంగా స్పందించిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**

అక్రిడిటేషన్ ల కోసం నూతనంగా విడుదలైన జీవో 252 లో మండలానికి ఒక్క అక్రిడిటేషన్ నిబంధనతో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ఆందోళకు గురికావాల్సిన అవసరం లేదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారన్నారు.. నూతన జీవో లో మండలానికి ఒక్క కార్డు నిబంధన వల్ల గ్రేటర్ పరిధిలో అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని మీడియా అకాడమీ చైర్మన్ ద్రుష్టి కి ఆదివారం తీసుకెళ్లడం జరిగింది.రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి, ఎల్ బీ నగర్, మహేశ్వరం, రాజేంద్ర నగర్, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గాల్లో ప్రధానంగా గతంలో కన్నా పనిచేస్తున్న జర్నలిస్టుల కార్డులు తగ్గే అవకాశం ఉంది. కాబట్టి ఈ అంశంపై రంగారెడ్డి యూనిట్ లేవనేత్తిన అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది.హెచ్ యూజె, మేడ్చల్, రంగారెడ్డి, జిల్లా ల ప్రతినిధుల బ ృందం ఈ మేరకు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అర్బన్ మండలాలో ప్రధాన పత్రికలలో కనీసం నలుగురు నుంచి 6 మంది విలేకరులు పనిచేస్తున్నారని ఒకటే కార్డు విధానం తో మిగిలిన వారికి నష్టం జరుగుతుందని వివరించారు. గతంలో మాదిరిగా పనిచేస్తూన్న వారికి కార్డులు వచ్చేలా జీవో ను సవరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందుకు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.. నిజమైన జర్నలిస్టులకు ఇబ్బందులు తలేత్తకుండా చూస్తామని తెలిపారు. తన ద్రుష్టి కి వచ్చిన వాటిని పరిశీలించి ఖచ్చితంగా సవరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రోఆర్చ్‌కు ఎఫ్‌టీసీసీఐ 2025 ప్రెసిడెంట్ డైమండ్ కప్






**ఉప్పల్ మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ హైదరాబాద్ ఎఫ్‌టీసీసీఐ 2025 ప్రెసిడెంట్ డైమండ్ కప్ ఫైనల్ మ్యాచ్ హైదరాబాద్ అజీజ్‌నగర్‌లోని ది పావిలియన్ గ్రౌండ్స్‌లో ప్రోఆర్చ్, మ్యాక్రోమీడియా ఫ్యూజన్ లేవన్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా జరిగింది. టాస్ గెలిచిన ప్రోఆర్చ్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి నిరీ?త 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 166 పరుగులు సాధించింది. లక్ష్య ఛేదనలో మ్యాక్రోమీడియా ఫ్యూజన్ లేవన్ జట్టు ప్రోఆర్చ్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తట్టుకోలేక 17.3 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో ప్రోఆర్చ్ జట్టు ఎఫ్‌టీసీసీఐ 2025 ప్రెసిడెంట్ డైమండ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకోగా, మ్యాక్రోమీడియా ఫ్యూజన్ లేవన్ జట్టు రన్నర్‌అప్‌గా నిలిచింది.

# నాగారం లో రెడ్డి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగరాము రెడ్డి సంఘం 2026 సంవత్సరాము నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అదివారం 12 గంటలకు నాగారాము రెడ్డి భవనము లో రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారము మాజీ మునిసిపఎల్ చెర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి గారు , రాష్ట్ర అధ్యక్షులు అప్పము గారి రాంరెడ్డి, సలహాదారులు మేకు జగన్ మోహన్ రెడ్డి, కొమురెల్లి సుధాకర్ రెడ్డి, కౌకుంట్ల అనంత రెడ్డి, కౌకుంట్ల కృష? రెడ్డి, నోముల జంగా రెడ్డి, కొండా జంగా రెడ్డి, మాది రెడ్డి వెంకట్ రెడ్డి, గణపురం వెంకట్ రెడ్డి, నాగారం రెడ్డి సంఘము అధ్యక్షులు కొడిమ్యాల కొండల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నేదుల యాదగిరి రెడ్డి ,ప్రధాన కార్యదర్శి వంటేరు మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కనకాల రామచంద్ర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాంచారి కృష? రెడ్డి, కుంట బలరాం రెడ్డి, మామిడి జంగ రెడ్డి,సంయుక్త కార్యదర్శి గూడూరు జైపాల్ రెడ్డి, కంది రంగారెడ్డి, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు బొల్లము సురేందర్ రెడ్డి, పల్లె శ్రీకాంత్ రెడ్డి, చిట్యాల శ్రీకాంత్ రెడ్డి, కార్య నిర్వహణ సభ్యులు మది రెడ్డి జంగా రెడ్డి, చినుకుల వెంకట్ రెడ్డి, పన్నాల వినయ్ రెడ్డి, గోసుకొండ ఆశిష్ రెడ్డి, కందడి శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని సందీప్ రెడ్డి , నగరము రెడ్డి సోదరులు, నాగారము సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నాగారము వ్యవ స్థాపన అధ్యక్షులు కొత్త గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది.

# సింగూర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలి

- లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలి.
- అయోమయంలో ఉన్న రైతంగం
- పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి.
- కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేత.



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు ) సింగూర్ నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలని, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...సింగర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదలపై ప్రభుత్వం ఎలాంటి అధికారికంగా ప్రకటన చేయకపోవడంతో అయోమయంలో జిల్లా రైతంగం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్టకు నీటిని విడుదల చేయిస్తారా, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే ఘనపూర్ ఆయకట్ట కింద పంటలు సాగుతాయని, ప్రభుత్వం ఇప్పటికీ సింగూర్ నీల విషయంలో అధికారికంగా ప్రకటన చేయకపోవడం రైతులను అయోమయానికి గురి చేస్తుందని ప్రభుత్వం మొండి వైఖరి తాగదని ఎదవ చేశారు. బిఆర్ఎస్ అయంలో ప్రతి పంటకు నీళ్లు ఇచ్చి పంట కూడా కొన్న ఘనత కేసీఆర్ గారిది అని అన్నారు. సింగూర్ నుండి నీళ్లను హైదరాబాద్కు తీసుకెళ్లకుండా రతన్య చర్యలు ఏర్పాటు చేసి,మెదక్ జిల్లాకె సింగ్ నీళ్లు అంకితం చేసింది కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మండిపడ్డారు. వానకాలం జరిగిన నష్టపరిహారం ఇప్పటివరకు రైతులకు చెల్లించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని సింగూర్ నుండి నీటిని విడుదల చేస్తారా లేదా క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారా అనే విషయమై ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నామని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందఠరేగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ క ృషా?రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మాజీ ఎంపీపీలు కొత్తపల్లి కిష్టయ్య,దుర్గయ్య, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,మాజీ కౌన్సిలర్లు విశ్వం, మాయ మల్లేశం చంద్రకళ,సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు క ృష? గౌడ్ లింగారెడ్డి, సర్పంచ్ లు సాంబశివరావు, మ్యాకల. సాయిలు,పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు కండెల. సాయిలు, ఏనుగుల.రాజు,మెడిశెట్టి. శంకర్ బట్టి.ఉదయ్,రామచంద్ర రెడ్డి మోహన్ నాయక్ శ్రీనాథ్ రావు, సంగమేశ్వర్, బద్రి. మల్లేశం,మాజీ సర్పంచ్ లు, మెదక్ పట్టణం, మెదక్, హవెలిఘనపూర్, పాపన్నపేట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ధన రేషన్ డీలర్ వెంకట్ మృతి బాధాకరం

- నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి.





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు ) మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం సర్ధన గ్రామ మాజీ సర్పంచ్ కవిత భర్త రేషన్ డీలర్ వెంకట్ (పెన్సిల్ ) ఆదివారం అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం సర్ధన గ్రామానికి చేరుకొని వెంకట్ మ ృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వెంకట్ భర్త కవితను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు.అనారోగ్యంతో వెంకట్ మ ృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.ఈ సందఠరేగా రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు.వీరి వెంట గ్రామ సర్పంచ్ వినోద సతీష్,మాజీ వైస్ ఎంపీపీ రాధా కిషన్ యాదవ్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాపు కిషన్,వార్డ్ మెంబర్ రమేష్, హవెలిఘనపూర్ సర్పంచ్ మ్యాకల. సాయిలు,నాయకులు సతీష్ రావు రాజేశ్వరరావు, లక్ష్మణ్, సంతప్ప, భువనేశ్వర్,రంజిత్ యాదవ్, దుర్గేష్,శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉంది కలెక్టర్ రాహుల్ రాజ్

- జిల్లాలో రైతుల అవసరానికి తగ్గట్టుగా యూరియా పంపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కలెక్టర్
-జిల్లా కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రాన్ని, మీ సేవా కేంద్రాన్ని పరిశీలించారు.
- జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.





వాసవ తెలంగాణ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)

కలెక్టరేట్ కార్యాలయం నుంచి యూరియా నిల్వ లపై జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ,జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు

మెదక్ జిల్లాకు అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు రబీ సీజన్ కిగాను 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ముందస్తు చర్యల్లో భాగంగా 28 డిసెంబర్ నాటికి 12,673 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుందని తెలిపారు ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,330 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.సోమవారం నాడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కానారేన్స్ ద్వారా జిల్లాలో యూరియా నిలువలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు జిల్లాలో ఇంకా ఎంత అవసరం ఉంటే అంత యూరియా పంపడానికి సిద్ధంగా ఉన్నామని రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేత సిజిఆర్





గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: గుమ్మడిదల మండల పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన పలువురి కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మంబాపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి ప్రకాష్ తండ్రి చాకలి లక్ష్మయ్య ఆదివారం నాడు అనారోగ్యంతో మ ృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దురెటనపై తీవ్ర దిగ్గ్రారేతి వ్యక్తం చేశారు. మ ృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.అదేవిధంగా దోమడుగు గ్రామానికి చెందిన జంగా హంసమ్మ అనారోగ్యంతో మ ృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ఈ బాధను తట్టుకునేలా దేవుడు శక్తినివ్వాలని కోరారు.దోమడుగులో ఆటో డ్రైవర్ మణిగండ్ల విషు? మ ృతి చెందడంతో వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా విషు? కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విషు? కుమారుడు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడని తెలుసుకుని, అతని ఉన్నత చదువులకు కావలసిన ఖర్చును తానే భరిస్తానని గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. వీరితోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పౌర సేవలు పారదర్శకంగా అందాలి

- మీసేవ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడేందుకే తనిఖీలు





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )మెదక్ జిల్లా కేంద్రంలో మీసేవ కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందఠరేగా దరఖాస్తులు, రికార్డులను పరిశీలించి, ప్రజలకు సేవలు సకాలంలో అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ప్రజల దరఖాస్తుల స్థితిని మరియు సేవల నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పాలన మెరుగుపరచడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి సందర్శనలు చేపడుతున్నారు. మీసేవ ద్వారా జిల్లా వ్యాప్తంగా 64 కేంద్రాలలో వివిధ పౌర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..

- జాతీయస్థాయి కోకో క్రీడలలో పాల్గొంటున్న తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలో కరా?టక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయస్థాయి కోకో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోకో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివ ృద్ధికి ప్రణాళికాబద్ధంగా క ృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# జిల్లా విద్యాధికారి అనుమతి పొందాలి : ఏంఈఓ పార్వతి సత్యనారాయణ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ప్రభుత్వ పాఠశాలకు కానీ కళాశాలలకు ఎవరైనా వచ్చి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్స్ విద్యార్థులకు సంబందించిన ఇతరత్ర సామాగ్రి ఇస్తామని వస్తే వెంటనే అంగీకరించకూ%శీ%డ జిల్లా విద్యాధికారి అనుమతి తప్పనిసరిగా పొందిన తరువాతనే తగిన నిర?యం తీసుకోవాలి. అందుకు భిన్నంగా ఎవరు కూడ నిర?యం తీసుకోకూడదని అన్నారు, కొందరు స్కూల్ విద్యార్థులకు ఇచ్చే ప్యాడ్స్, పైన రాజకీయ పార్టీ ల ఫొటోలతో స్కూల్



లలో పంచడం జరుగుతుందని అలా ఎవరు కూడా అలా చేయవద్దని తూప్రాన్ మండల విద్యాశాఖదికారి ఏంఈఓ పార్వతి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# సమా చార అక్కు చట్టం పై అవగాహన సదస్సు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు)** (సమాచార హక్కు) చట్టం 2005, ద్వారా పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారం పొందే హక్కును కలిగిందని... తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని డి ఆర్ ఓ భుజంగరావు అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ శాఖల అధికారులకు కలెక్టరెట్ లోని మినీ కానెరేన్స్ హల్ లో సోమవారం ఆర్ టి హాయ్ చట్టం మీద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ భుజంగ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులకు ఆర్ టి ఐ (సమాచార హక్కు) చట్టంపై పూర్తి అవగాహన తప్పనిసర అని పేర్కొన్నారు .ప్రజలు అడిగే సమాచారాన్ని సరైన సమయంలో, ఖచ్చితత్వంతో అందించాలీ అంటే చట్టం లో ఉన్న అన్ని అంశాలు క్షుణ?ం గా తెలిసి ఉండాలన్నారు. ప్రతి కార్యాలయం లో పబ్లిక్ ఇనార్మేషన్ ఆఫీసర్ అప్పిలేట్ అథారిటీలు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు తీసుకోవలిసిన చర్యల పైన, చట్టం లోని నిబంధన లను అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ హనుమకొండ ట్యూటర్ ధరన్ సింగ్ , రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ ఎం శంకర్ అధికారులు.,సిబ్బంది పాల్గొన్నారు.

# కుచారం నేచర్ ఐకాన్ యూత్ నూతన కమిటి ఎన్నిక





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరాబాద్ మండలం లోని కుచారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి బృందం గా ఏర్పడి సామజిక సేవా కార్యక్రమం లో భాగంగా గ్రామంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతున్న నేచర్ ఐకాన్ యూత్ కమిటీ కి నూతన పాలకవర్గం ను సోమవారం ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు గా సిద్ద రాం రెడ్డి, ఉపాధ్యక్షులు గా రాజేష్ గౌడ్, అకౌంటెంట్ గా ఇమ్మన్యూల్,కార్యదర్శి గా స్వామి,పబ్లిషర్ లు గా నరేష్,జ్ఞానేశ్వర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ పై ఉంచిన బాధ్యత ను సక్రమంగా నిర్వర్తిస్తామని అన్నారు. నూతన కమిటీ సభ్యులకు నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు, గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు.

# డిప్రెషన్‌లోకి వెళ్తున్న యువత ఒక్క ఫోన్ కాల్‌తో అంతా సెట్?!



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా భావోద్వేగ మద్దతుకు డిమాండ్ పెరుగుతోంది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సమస్యలను 2025 సంవత్సరంలో ఈ ధోరణి స్పష్టంగా చూపించింది. ఏడాది పొడవునా ఆర్థిక ఇబ్బందులు, సంబంధాల సమస్యలు, చదువుపై ఒత్తిడి, ఉద్యోగ భారం, గుర్తింపు సంక్షోభం, సామాజిక ముద్ర వంటి అంశాలతో బాధపడుతున్నవారి నుంచి హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ప్రముఖ మానసిక ఆరోగ్య అవగాహన, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్ 1లైఫ్ 7893078930)కు నిరంతరంగా, భారీగా కాల్స్ వచ్చాయి. మానసిక ఆరోగ్య సేవలపై అవగాహన పెరగడంతో పాటు భావోద్వేగ సమస్యల తీవ్రత, సంక్లిష్టత కూడా పెరిగినట్టు స్పష్టం చేసింది.ఈ సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ మధ్య వరకు 1లైఫ్‌కు మొత్తం 38,437 ఫోన్? కాల్స్ వచ్చాయి. ఈ సంఖ్య అవసరం ఎంత పెద్దదో తెలియజేయడమే కాకుండా, సాధారణ బాధలు సంక్షోభం స్థాయికి చేరకముందే వాటిని అడ్డుకునే విషయంలో అనుభూతితో వినడం, టైం స్పందించడం ఎంత కీలకమో స్పష్టం చేసింది."ప్రతి ఫోన్ కాల్ వెనుక బాధ, అయోమయం, ఒంటరితనం కథలుంటాయి. ఆ బాధను ఇతరులతో పంచుకోవడానికి చాలామందికి భద్రత అనిపించదు. మేము చూస్తున్నది సంఖ్యల పెరుగుదల కాదు, బాధ తీవ్రత పెరుగుదల. చాలామంది కాలర్లు సమయం, సహనం, తమ భావాలకు విలువ ఉందన్న భరోసా కోరుతున్నారు. సంక్షోభ తరుణం దాటిన తరువాత కూడా మద్దతు ఉంటుందన్న నమ్మకాన్ని వారు ఆశిస్తున్నారు" – రెబెక్కా మారియా, 1లైఫ్ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

1లైఫ్‌కు వచ్చిన ఫోన్? కాల్స్ స్వరూపం కాలర్ల సవాళ్ల విస్తృతి, లోతును తెలియజేస్తోంది. ఆర్థిక ఒత్తిడి, సంబంధాలు చెడిపోవడం, పరీక్షల ఒత్తిడి, చదువు, ఉద్యోగ సమస్యలు, ర్యాగింగ్, వ్యాపార నష్టాలు తదితర కారణాలతో ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్నవారి నుంచి భారీగా కాల్స్ వచ్చాయి. ఇటీవల అన్ని ప్రాంతాల నుంచి కూడా కాల్స్ పెరిగాయి.

"నేటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. భావోద్వేగ సహాయానికి పెరుగుతున్న డిమాండ్ అదే విషయాన్ని తెలియజేస్తోంది. ఎవరికీ వినేవారు లేరన్న భావన రాకుండా చూడడానికే 1లైఫ్ పని చేస్తోంది. కాల్స్ సంఖ్య పెరుగుతుండటం దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్య అవగాహన, వాలంటీర్ శిక్షణ, అందుబాటులో ఉండే మద్దతు వ్యవస్థలపై మరింత పెట్టుబడి అవసరమని స్పష్టం చేస్తోంది"– టి.శ్రీకర్ రెడ్డి, 1లైఫ్ డైరెక్టర్

ఇటీవలి పలు సంఘటనలు ఈ గణాంకాల వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టాయి. బెంగళూరుకు చెందిన 27 సంవత్సరాల యువకుడు ఆన్‌లైన్ పెట్టుబడులు, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయిన తరువాత 1లైఫ్‌ను సంప్రదించాడు. అతడు ఇంటిని, భార్య ఆభరణాలను తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ఆ పరిస్థితి అతడిని తీవ్ర నిరాశకు, ఆత్మహత్య ఆలోచనలకు నెట్టింది. 1లైఫ్ సానుభూతితో వినడం ద్వారా అతడికి తన బాధను చెప్పుకొనే అవకాశం కల్పించింది. సహాయం అందుబాటులో ఉందన్న భావనను అతడిలో మళ్లీ తీసుకొచ్చింది. వివక్షను ఎదుర్కొంటున్నవారి నుంచి కూడా 1లైఫ్‌కు ఫోన్? కాల్స్ వస్తున్నాయి. పశ్చిమబెంగాల్‌కు చెందిన 23 సంవత్సరాల ట్రాన్స్‌జెండర్ సమాజ ధోరణి తనను ఒంటరిగా, నిరుత్సాహంగా మార్చిందని చెప్పారు. ఎంబీఏ పూర్తి చేసి ఐటీ రంగంలో పనిచేస్తున్నా, తరచూ అవహేళన, దూరం పెట్టడం ఎదురయ్యాయి. అవి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపాయి. సంభాషణలో తీర్పు ఏమీ ఇవ్వకుండా ఆమె అనుభవాలను గుర్తించి అంగీకరించారు.

1లైఫ్‌కు వచ్చిన ఫోన్? కాల్స్ స్వరూపం కాలర్ల సవాళ్ల విస్తృతి, లోతును తెలియజేస్తోంది. ఆర్థిక ఒత్తిడి, సంబంధాలు చెడిపోవడం, పరీక్షల ఒత్తిడి, చదువు, ఉద్యోగ సమస్యలు, ర్యాగింగ్, వ్యాపార నష్టాలు తదితర కారణాలతో ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్నవారి నుంచి భారీగా కాల్స్ వచ్చాయి. ఇటీవల అన్ని ప్రాంతాల నుంచి కూడా కాల్స్ పెరిగాయి.

"నేటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ప్రజలకు ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. భావోద్వేగ సహాయానికి పెరుగుతున్న డిమాండ్ అదే విషయాన్ని తెలియజేస్తోంది. ఎవరికీ వినేవారు లేరన్న భావన రాకుండా చూడడానికే 1లైఫ్ పని చేస్తోంది. కాల్స్ సంఖ్య పెరుగుతుండటం దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్య అవగాహన, వాలంటీర్ శిక్షణ, అందుబాటులో ఉండే మద్దతు వ్యవస్థలపై మరింత పెట్టుబడి అవసరమని స్పష్టం చేస్తోంది"– టి.శ్రీకర్ రెడ్డి, 1లైఫ్ డైరెక్టర్

ఈ సంవత్సర గణాంకాలు, అనుభవాలు దేశవ్యాప్తంగా వేలమందికి 1లైఫ్ కీలక జీవనాధారంగా నిలుస్తున్నట్టు స్పష్టం చేశాయి. అదే టైంలో పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అవి సూచించాయి. ఆర్థిక, సామాజిక, వృత్తి రంగాల్లో మానసిక ఆరోగ్య సవాళ్లు మరింత తీవ్రం అవుతున్న నేపథ్యంలో వాలంటీర్ల నియామకం, శిక్షణ, నిర్వహణ మద్దతుపై నిరంతర పెట్టుబడి అత్యవసరమని ఈ అనుభవాలు తెలియజేశాయి.

# ఐటిసి ఎమ్మెస్ కే ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు పిపిఈ కిట్ల పంపిణి

**- సర్పంచ్ లకు అవగాహన**






**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఐటీసీ ఎమ్మెస్కె ప్రధం సంస్థ ఆధ్వర్యంలో పంచాయతి కార్మికుల శ్రేయస్సు కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ఐటీసీ సంస్థ అధికారులు కుంతల్, బాలక ృష?, మెదక్ వాష్ బ ృందం, మరియు భాగస్వామ్య ఎన్జీవో లు – ప్రథమ్, బంధన్ మరియు మైరాడ ప్రతినిధులు పాల్గొని అవగాహన కల్పించారు. అదేవిదంగా ఆయా గ్రామాలలో ఐటీసీ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. అనంతరం నూతన సర్పంచ్ లను ఈ సందర్భంగా ఐటీసీ సంస్థ అధికారులు సన్మానించారు.మండలం లోని పంచాయతి కార్మికులకు ఐటీసీ సంస్థ తరపున పిపిఈ కిట్ లను అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టం చుట్టమౌతుందా??..డబ్బుంటే

**- అభాగ్యురాలికి దొరకని పోలీస్ ప్రొటెక్షన్..**
**మధ్యాహ్నం 1:30 గంటలకు పోలీస్ స్టేషన్ కు స్పందించని రక్షణా వ్యవస్థా.**
**- 4:30 గంటలకు తీసుకొన్నా ఫిర్యాదు.. తిరిగి ఇవ్వని ఫిర్యాదు రసీదు..**
**- నాగారం నాయకులు, కాలనీ మహిళలు,యువకులే, మహిళ కుటుంబానికి ఆధారం**








**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో రవీంద్ర నాగర్ కాలనీ లో వీరన్న నాయక్ ఎన్ ఎఫ్ సీ లో వృతి. భార్య అమల బాయి ప్లాట్ నెంబర్ 7లో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కూతురు , ఒక కొడుకు. వీరన్న నాయక్ అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు అని భార్య అమల బాయి, కూతురు తెలిపింది. అమల బాయి రోదిస్తూ...గత నాలుగు సంవత్సరాలు గా అక్రమ సంబంధం , విడాకుల కేస్,మెయింటనెన్స్, ఇంటి పై హైకోర్టు లో కేసు నడుస్తుంది. ఇదే తరుణం లో ఎవరికి తెలియకుండా ప్లాట్ నెంబర్ 7 గోపి క్రిష? కాలనీ ఇంటిని వీరన్న నాయక్ అమ్మకం జరిపాడు. ఈ ఇంటి నుంచి బార్య ను ఎలాగైనా పంపించాలన్న నెపం తో గతం లో కొంతమంది నీ తీసుకొని వచ్చి ఇబ్బందులకు గురిచేసారు అని అమల బాయి రోదిస్తూ తన ఒక్క కూతురితో మీడియాకు మొర పెట్టుకొన్నారు. సోమవారం మధ్యాహ్నం అమల బాయి వృత్తి రీత్యా పని కి వెళ్ళిన తరుణం లో భర్త వీరన్న నాయక్ కొంత మంది అధిక సంఖ్యలో ఆడవాళ్లను తీసుకొచ్చి ఇంట్లో నుండి వంట, బట్టలు , సామాన్లు బయట పడేశారు. ఇలాంటి దారుణం అయినా ఘటన ఎక్కడ చూడలేదు అని కాలనీ చుట్టుపక్కల వాసులు తెలిపారు. ఒక 18,19, సంవత్సరాల అమ్మాయిని, హ్యాండీ క్యాప్డ్ అబ్బాయి నీ బయటికి గెంటేసే అధికారం ఎక్కడిది అని కాలనీ వాసులు, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మల్లేష్ యాదవ్, సాయి నాథ్ గౌడ్, రవీందర్ రెడ్డి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై నాగారం మొత్తం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన యెక్కడ చూడలేదు అని కాలనీ వాసులు మొత్తం అమల బాయి కి సపోర్ట్ గా నిలబడి పెద్ద ఎత్తున యువకులు,నాయకులు కాలనీ వాసులు వచ్చి ఇంటి నీ ఆక్రమించిన వారిని బయటికి పంపించి, సామాన్లు, నాయకుల, మహిళల యువకుల సహాయం తో ఇంటిలో పెట్టించారు.నాయకులకు, కాలనీ వాసులకు,యువకులకు, అమల బాయి కృతజ్ఞతలు తెలిపారు.

# సహనావవతు సహనౌ భునక్తు



ఆఫీసు నుంచి వస్తూనే నీరసంగా సోఫాలో చతికిలబడింది అంజలి. తోడికోడలి పరిస్థితి చూసి గబగబా వెళ్లి చల్లని నీళ్లలో ఓఆర్ఎస్ కలిపి తీసుకొచ్చి ఇచ్చింది కమల."ముందు ఇది తాగక్కా! కాస్త కుదుటపడుతుంది. కాసేపుండి వేడిగా టీ తాగుదువు గానీ" అంది.

"టీ వద్దు కమలా.. ఎర్ర ద్రాక్షలు తెచ్చిపెట్టు!" అంది అంజలి."ద్రాక్ష పళ్లా%ా% లేవక్కా! అయిపోయినట్టున్నాయి!" కమల తడబడుతూ అంది."అయిపోయాయా!? అదేమిటి. పొద్దున నేను వెళ్లేవేళకి ఉన్నాయే! నా కోసమని పాపం రాజీవ్ తను తినడం కూడా మానేశాడు!" నిష్టూ'రంగా అంది అంజలి.కమల మాట్లాడలేదు. నిశ్శబ్దంగా తల వంచుకుని కూచుంది.

"సరేలే! ఏం చేస్తాం? టీయే ప్రాప్తం అనుకుంటాను. అల్లం వేసి టీ పెట్టమని చెప్పు.. గిరిజకి!" అంటూ లేచి వెళ్లిపోయింది అంజలి.కమలకి ఎంత అణచుకున్నా ఆగని నిట్టూర్పు గుండె లోతుల్లోంచీ తన్నుకొచ్చింది.రాజీవ్, అంజలి ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ.. నెలకి ఐదు లక్షల దాకా సంపాదించుకుంటున్నారు. గేటెడ్ కమ్యూనిటీలో మూడు బెడ్‌రూముల ఇల్లు కొనుక్కుని ఉంటున్నారు. ఇప్పుడు కోట్ల ఖర్చుతో విల్లా కట్టించుకుంటున్నారు. రాజీవ్ తమ్ముడు రాఘవ్‌కి అన్నలా చదువు అబ్బలేదు. బీకాం చదివి ఏవో కంప్యూటర్ కోర్సులు చేశాడు. విజయవాడలో చిన్న ఉద్యోగంలో ఉన్న అతనికి ఈ మధ్యే హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో అరవై వేల రూపాయల జీతంతో ఉద్యోగం రావడంతో కమలని తీసుకుని భాగ్యనగరం వచ్చాడు. తమ్ముణ్ని వేరేచోటుకు వెళ్లనివ్వలేదు రాజీవ్."నా ఇల్లు మన నలుగురికీ హాయిగా సరిపోతుందిరా. ఇక్కడున్నావంటే నాతోపాటు కార్లో తీసుకుపోతాను. నీకు నాలుగు డబ్బులు మిగులుతాయి. నలుగురం కలిసుందాం" అన్నాడు అభిమానంగా.అంజలికి అంత ఇష్టం లేకపోయినా పైకి ఏమీ అనలేదు. దాంతో వాళ్లతో కలిసి ఉమ్మడి కాపురం ప్రారంభించారు

"నెలకి పదిహేను వేలు ఇస్తానంటున్నాడు తమ్ముడు. నేను వద్దన్నా వినడం లేదు!" అంటూ రాజీవ్ చెప్పిన మాటకి కాస్త తేలికపడింది అంజలి.

"ఇవ్వనీ రాజీవ్! ధరలెలా మండిపోతున్నాయో నీకూ తెలుసు. అందులోనూ మనం కొనేవన్నీ ఖరీదైన ఆర్గానిక్ సరుకులు. వాళ్లు విడిగా కాపురం పెట్టుకుంటే ఇలాంటివి కొనగలరా? మనకి ఫుల్‌టైమ్ హెల్పర్ ఉంది కాబట్టి, కమల పని కూడా చెయ్యక్కర్లేదు. మనం వాళ్లకి ఏ గ్రేడ్ భోజనం, సదుపాయాలూ అందిస్తున్నప్పుడు పదిహేను వేలేమిటి.. పాతిక వేలైనా తీసుకోవచ్చు. తప్పు లేదు! విల్లా కోసం లోన్ పెట్టాం గుర్తుందా! అంచేత మనకి కూడా డబ్బవసరం ఉంది!" అంది.రాజీవ్ మరింక మాట్లాడలేదు.కమల-రాఘవ్ వచ్చిన నెల్లాళ్లకే అంజలి నెల తప్పింది. పెళ్లయి ఆరేళ్లవుతున్నా రాని గర్భం.. ఇప్పుడు రాఘవ్-కమల రావడంతోనే వచ్చిందంటూ వాళ్లిద్దరినీ పొగిడేశాడు రాజీవ్. అంజలి కూడా సంతోషాన్ని ప్రకటించింది. తమవల్ల మంచి జరిగినందుకు రాఘవ్-కమల ఆనందించారు.ఆ తర్వాత నెమ్మదిగా కమలకి పాట్లు మొదలయ్యాయి. అంజలి నెల తప్పిన దగ్గర్నించీ ఖరీదైన పళ్లూ, డ్రై ఫ్రూట్స్ తీసుకొచ్చి పెడుతున్నాడు రాజీవ్. కడుపుతో ఉన్న మనిషి తింటుంది గదా అని కమల గానీ, రాఘవ్ గానీ వాటి జోలికి వెళ్లేవారు కాదు. అది చూసి.. 'మీరు కూడా తినండి ఫర్వాలేదు' అంటూ రాజీవ్, అంజలి ఒకటికి రెండుసార్లు చెప్పారు. సరే! అంతలా చెబుతున్నారు గదా అని జిహ్వాచాపల్యం కొద్దీ ఎర్రటి ద్రాక్షపళ్లు తీసుకుని తింది కమల. రెండు కమలాలు తీసుకుని రాఘవ్‌కి జ్యూస్ చేసి ఇచ్చింది.ఆ సాయంత్రం ఇంటికొస్తూనే ద్రాక్షపళ్లు తగ్గిపోవడం చూసి చిరాకు పడింది అంజలి. తినండి ఫర్వాలేదని తను అన్నమాట కూడా మర్చిపోయింది. ముష్టి పదిహేను వేలు పడేసి ఇన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు%ా% ఇంకా పళ్లు కూడానా!? పప్పు ఉప్పు అంటే ఏమో%ా% పళ్ల ఖరీదేమైనా తక్కువా%ా% కివీ ఒక్కొక్కటి ముప్పై రూపాయలు. ఎర్ర ద్రాక్షలైతే పావుకిలో వందా నూటపాతికా. తనంటే సంపాదించుకుంటోంది. పైగా గర్భిణీ. ఉత్తికుత్తినే వాళ్లకి పళ్లు కూడా సరఫరా చేస్తూంటే అయినట్టే! అనుకుంటూ%ా

%"ఇదేమిటి ఇంత తక్కువున్నాయి.. ఇంకా బోలెడుండాలే%ా%" అంది కాస్త విసుగ్గా.

ఆ మాట వింటూ, ఆ విసుగు చూస్తూ చప్పున.. 'నేనే తిన్నాను' అని చెప్పలేకపోయింది కమల. మరిక పళ్ల జోలికి వెళ్లకూడదని మాత్రం నిర?యించుకుంది. అయినా అంజలి అన్నీ లెక్క చూసుకోవడం మానలేదు.ఇంట్లో ఉండేది ఐదుగురు. తాము నలుగురూ గాక, గిరిజ అనే పాతికేళ్ల ఆడమనిషి రోజూ పొద్దున్నే వచ్చి ఇంట్లో పని మొత్తం చక్కబెడుతుంది. ఆమె అంజలి దగ్గర దాదాపు మూడేళ్ల నుంచీ చేస్తోంది. పదో తరగతి దాకా చదువుకుంది. బంగారమైనా, బంగాళాదుంపలైనా దేనికీ కక్కుర్తి పడదనీ, చాలా నమ్మకస్తురాలనీ అంజలికి గిరిజ పట్ల ప్రత్యేకమైన అభిమానం. పళ్లు మొత్తం అయిపోయినా గిరిజని కల్లో కూడా అనుమానించదు. ఆమె అనుమానం ఎప్పుడూ కమల, రాఘవ్‌ల మీదే. ఖరీదైన ఆహారపదార్థాలు కొనుక్కునే స్తోమత లేనివాళ్లు, తమతో సమానంగా తినే హక్కున్నవాళ్లు గనుక అంజలి అనుమానపు చూపులు ఎప్పుడూ కమలని వెంటాడుతూనే ఉంటాయి. అప్పుడప్పుడూ రాఘవ్ వైపు కూడా ఓ నిశిత వీక్షణం విసురుతూ ఉంటుంది.చూపుల తూపులు గాక అప్పుడప్పుడూ అంజలి విసిరే వాగ్బాణాలకి నిప్పుల కుంపటి మీదున్నట్టే అనుభూతి చెందుతోంది కమల. అయినా ఆమెకి అంజలి మీద కోపం మాత్రం రాలేదు. అవును, అంత డబ్బు పెట్టి కొనుక్కునే వస్తువుని మరొకళ్లకి అప్పనంగా తినబెట్టడానికి ఎవరు మాత్రం ఇష్టపడతారు?! తమలాంటి మధ్యతరగతి మనుషులు రెండు పూటలా ఇంత కూరా అన్నం తింటున్నందుకే సంతోషించాలి గానీ, ఖరీదైన పళ్లు కొనుక్కునేంత సీనెక్కడుంది? పదిమందీ కొనుక్కునేవి చవగ్గా వచ్చే అరటిపళ్లు మాత్రమే. వాటితోనే తృప్తి పడాలంతే.ఇలా రోజులు గడుస్తూ ఉండగా.. కమల కూడా నెల తప్పినట్టు తెలిసింది అంజలికి.'మరింకేం%ా% పళ్ల బుట్టలు మరింత తొందరగా ఖాళీ అవుతాయి!' అనుకుంది మనసులోనే.రాజీవ్ మాత్రం.."కమలా! నువ్వు కూడా రోజూ పళ్లు తిను. నేను తీసుకొచ్చి పెడతాను. మొహమాటపడకు. నేను వాడికి కాదు, నీకే అన్నయ్యననుకో!" అంటూ అభిమానంగా మరదలికి చెప్పాడు.మరొక పదిహేను రోజులు గడిచాయి. కమల నాలుగు రోజులుండి వస్తానంటూ పుట్టింటికి వెళ్లింది. అంజలి వర్క్‌ఫ్రమ్ హోమ్ చేస్తోంది.

ఆ రోజు ఉదయం పదకొండు గంటల వేళ, అంజలికి యాపిల్ ముక్కలు కోసి ఇచ్చింది గిరిజ. అంజలి రెండు ముక్కలు తీసి గిరిజకిస్తూ.."వద్దమ్మా! మీరు తినండి. అసలే నీరసం అంటున్నారు అంజలి వెంటనే.."నాకు తెలుసు గిరిజా! పండు ఒలిచి చేతిలో పెట్టినా కూడా నువ్వు మళ్లీ నా నోట్లోనే పెడతావు. ఎక్కడెక్కడివాళ్లో హక్కుదారులమని ఇల్లు దోచుకుపోతూంటే.. నాకు ఇంత చాకిరీ చేస్తున్నదానివి నువ్వు తినడానికేం%ా% తిను!" అంటూ బలవంతంగా గిరిజ చేతిలో యాపిల్ ముక్కలు గిరిజ మాట్లాడలేదు. తలవంచుకుని వెళ్లిపోయింది. ఆ సాయంత్రం నాలుగు గంటల వేళ.."అమ్మా! ఒక్కసారి మా ఇంటికి వెళ్లొద్దాం వస్తారా%ా% " అంది గిరిజ.

ఆమె మొహం వాడిపోయి ఉండటం చూసి కంగారుపడుతూ..

"ఏమైంది గిరిజా! ఇంటినుంచి ఏమైనా ఫోనొచ్చిందా" అంది అంజలి.

"అదేం లేదు. మీరు రండి చెప్తాను. చిన్న పని. అరగంటలో మళ్లీ వచ్చేద్దాం" అంది గిరిజ.

అంజలి మరి కాదనలేదు. ఇద్దరూ కార్లో బయల్దేరారు.

ఇంటికెళ్లాక గిరిజ పక్కింటినుంచి కుర్చీ తీసుకొచ్చి అంజలిని కూచోబెట్టి తను ఆమె పాదాల దగ్గర కూచుంది. ఆ పక్కనే ఉన్న మంచం మీద ఒక చంటిపిల్లాడు పడుకుని నిద్రపోతున్నాడు. అంజలి వాణ్ని

# డేంజర్ టిప్పర్లు

- మితిమీరిన వేగంతో దూసుకెళ్తున్న టిప్పర్లు
- అధిక లోడు కంకర, మొరం తరలింపు
- కాలం చెల్లిన, ఫిట్ నెస్ లేని టిప్పర్లే అధికం
- అనేక మంది ప్రాణాలు బలిగొంటున్న టిప్పర్లు
- మీర్జాగూడ ఘటనతోనైనా సంబంధిత శాఖ అధికారులు మేలుకొంటారా..?







**మేడ్చల్,వాస్తవ తెలంగాణ న్యూస్:**
రవాణా శాఖ అధికారులకు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ వాహన తనిఖీలపై లేకుండాపోయింది. విచ్చలవిడిగా కనీస ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా రోడ్లపై వేగంగా దూసుకెళ్తున్న వాహనాలపై దృష్టి పెట్టడం లేదు. అక్రమ దందాలకు వినియోగిస్తున్నవాహనాలు మేడ్చల్ మండలంలో వందల సంఖ్యలో ఉన్నాయి. ప్రధానంగా అక్రమ మట్టి రవాణ, కంకర, ఇసుక తరలింపులో కాలం చెల్లిన, ఫిట్ నెస్ లేని టిప్పర్లను వాడుతున్నారు. వీటివల్ల అనేక ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. గతంతో పాటు ప్రస్తుతం టిప్పర్ల ప్రమాదాల్లో మరణాలు సంభవించాయి. కొన్ని మాత్రమే కేసులు నమోదు కాగా మరికొన్ని రాజీ కుదుర్చుకుని కేసులు కాకుండా చేసుకున్నారు పలువురు వాహన యజమానులు. నిత్యం వందల సంఖ్యలో కాలం చెల్లిన, ఫిట్ నెస్ లేని టిప్పర్లు, ఇతర గూడ్స్ వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి.

**మేడ్చల్, నేడు న్యూస్ :**
రవాణా శాఖ అధికారులకు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ వాహన తనిఖీలపై లేకుండా పోయింది. విచ్చలవిడిగా కనీస ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా రోడ్లపై వేగంగా దూసుకెళ్తున్న వాహనాలపై ద ృష్టి పెట్టడం లేదు. అక్రమ దందాలకు వినియోగిస్తున్న వాహనాలు మేడ్చల్ మండలంలో వందల సంఖ్యలో ప్రధానంగా అక్రమ మట్టి, కంకర, ఇసుక రవాణ తరలింపులో కాలం చెల్లిన, ఫిట్ నెస్ లేని టిప్పర్లను వాడుతున్నారు. వీటివల్ల అనేక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. టిప్పర్ల వల్ల, టిప్పర్ల డ్రైవర్ల వల్ల అనుకోని ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదాలలో కొన్ని మాత్రమే కేసులు నమోదు కాగా, మరికొన్ని రాజీ కుదుర్చుకుని కేసులు కాకుండా చేసుకుంటున్నారు వాహన యజమానులు. ఇదిలా ఉంటే నిత్యం వందల సంఖ్యలో కాలం చెల్లిన, ఫిట్నెస్ లేని టిప్పర్లు, ఇతర గూడ్స్ వాహనాలు కాలం చెల్లిన రోడ్లపై తిరుగుతున్న వాహనాలు అనేకం ఉన్నాయి. ఈ వాహనాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఎలాంటి అనుమతులు లేని వాహనాలను సీజ్ చేయాల్సిన రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు తమ పని కానట్లు వదిలేస్తున్నారు. దీంతో అమాయకుల ప్రాణాలు గాలిలోకలుస్తున్నాయి.

**సోమవారం తెల్లవారుజామున 20 మంది మృతి :**
సోమవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంగ్ రూట్ లో వస్తున్న టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఈ దురెటనలో 20 మందికి పైగా మ ృత్యువాత పడ్డారు. ఇలాంటి సంఘటనలు అనేకం జరిగినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే ఇంతటి ఘోరం జరిగింది. ఈ దురెటనతోనైనా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులు స్పందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

**మట్టి, మొరం, కంకరలో, ఇసుక టిప్పర్ల మోత...:**
రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమ మట్టి, మొరం, కంకర, ఇసుకతరలింపు టిప్పర్ల ద్వార పెద్ద ఎత్తున జరుగుతుంది. ఎక్కువ ట్రిప్పులు కంకర, మట్టి, మొరం తరలించే సమయంలో అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. మండలంలోని బందమాదారం, శ్రీరంగవరం, రావల్ కోల్ గ్రామాలలో ప్రధానంగా చీకటి పడగానే మొదలయ్యే టిప్పర్ల మోత తెల్లవారు దాటే వరకు జరుగుతుంది. ఈ అక్రమ మట్టి దందాలో దాదాపుగా సగానికి పైగా టిప్పర్లు కాలం చెల్లినవే. 20 ఏళ్లకు పైగా వాడిన టిప్పర్లను మట్టి, ఇసుక, మొరం తరలింపుకు వాడుతున్నారు. తక్కువ ధరలకు టిప్పర్లను కొనుగోలు చేసి నామమాత్రం రిపేర్లు చేయించి రోడ్లపై సంబంధిత వాహన యజమానులు తిప్పుతున్నారు. అలాంటి టిప్పర్లకు దాదాపు ఫిట్నెస్ ఉండనే ఉండదు. స్థానిక రవాణా శాఖ అధికారులకు ముడుపులు ముట్టడంతో ఇక వాటిజోలికి రాకుండాఉండిపోతున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

**పెద్ద ఎత్తున మామూళ్లతో పట్టించుకోని అధికారులు :**
మండలంలో నిత్యం వందల సంఖ్యలో టిప్పర్లు అధిక లోడు, అనుమతి లేకుండా కంకర, ఇసుక, మొరంను తరలిస్తుంటారు. కంకర, ఇసుక, మొరం మాఫియా మండలంలో బరితెగించి దందా చేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా కాలం చెల్లిన, ఫిట్నెస్ లేని టిప్పర్లను వాడుతున్నప్పటికీ సంబంధిత రవాణా శాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనుక పెద్ద ఎత్తున డబ్బులు అందడమేననే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. రవాణ శాఖ అధికారులు స్థానిక అధికారులతో పాటు స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులకు కూడా కంకర, మొరం విషయంలో మాముళ్లు దండిగానే అందుతున్నాయానే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

**అధిక లోడ్ వాహనాలతో రోడ్లు నాశనం :**కంకర, మట్టి, ఇసుక, మొరం టిప్పర్ వాహనాల్లో అధిక లోడుతో తీసుకెళ్తారు. సామర్థ్యానికి మించి సరుకు తరలించకూడదని నిబంధన ఉంది. ఈ నిబంధనను ఏ ఒక్క వాహనం పాటించడం లేదు. ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని పలు గ్రామాల పరిధిలో గల క్రషర్ల నుంచి అధిక లోడుతో వాహనాలు వెళ్లడంతో రోడ్లన్నీ సర్వ నాశనం అవుతున్నాయి. ప్రభుత్వం రూ. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న రోడ్లన్నీ అనతి కాలంలోనే భారీ గుంతలు పడి నాశనం అవుతున్నాయి. రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నప్పటికీ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. భారీ గుంతల మూలంగా ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వాహనదారులు అనేకమంది ప్రమాదాలకు గురై మరణించిన సంఘటనలు ఉన్నాయి. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు సైతం ప్రమాదానికి గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు కాలం చెల్లిన వాహనాలపై ప్రధానంగా కంకర, మట్టి, ఇసుక, మొరం టిప్పర్లపై ద ృష్టి పెట్టి తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో అమాయక ప్రాణాలు బలి కావలసి వస్తుంది.

# తిగుల్ శివారు రాచకట్ట శిఖం భూములను కబ్జా

- ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసే కుట్ర పై స్పందించాలి
- ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కి ఫిర్యాదు



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమంలో జగదేవ్పూర్ మండల పరిధి అయిన తిగుల్ గ్రామంలోని అన్యాక్రాంతమవుతున్న భూముల గురించి వినతిపత్రం అందజేశారు. రాజకీయ నాయకుల అండదండలతో రాచకట్ట, మహాసముద్రం, పటాన్చెరువు, కాకుండా ఎండోమెంట్ లో ఉన్నటువంటి వేణుగోపాల స్వామి టెంపుల్ కు సంబంధించిన భూములు కూడా ఈరోజు కబ్జాకు గురవుతున్నాయి అంటే గ్రామ పరిపాలన వ్యవస్థ వివిధ నాయకుల అండదండలతో గ్రామం కుంటిబడిపోతుందని నిస్సహాయ స్థితిలో ఈ ప్రజావాణి కార్యక్రమంలో మేము అనగా పనికంటి కరుణాకర్, శంకర్, సభ్యులతో కలిసి మీకు తెలియజేయుచున్నాము. గ్రామంలో ఏమి జరుగుతున్న కూడా పట్టించుకునేటువంటి నాయకులులేరు. దయచేసి గ్రామంలో అన్యాక్రాంతమవుతున్న లేదా కబ్జాకుగురవుతున్న భూములను తక్షణమే పరిరక్షించాలని ఉన్నతమైన పాలన అధికారి అయిన మీకు వినతి పత్రం అందజేస్తున్నాము. మా గ్రామాన్ని అభివ ృద్ధి చేయకపోయినా పర్వాలేదు కానీ గ్రామంలో గుడిలకు ఉన్నటువంటి భూములను కబ్జాకు గురికాకుండా చూడండి. ప్రభుత్వ భూములను కాపాడండి. ప్రభుత్వ భూములు రాచకట్ట చెరువు శిఖం భూమి 300 ఎకరాల వరకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. నీటిమట్టం తగ్గిపోవడంతో అదే రాచకట్ట చెరువులో మోటార్లు ఏర్పాటు చేసి అదే భూమిలో అక్రమంగా నీటిని వ్యవసాయానికి తరలిస్తూ పంటలు సాగు చేయడం జరుగుతుంది. దీనివల్ల చెరువు పై ఆధారపడి జీవిస్తున్న చిన్న, సన్నకారు రైతులకు ఆవులు, బర్రెలు, ఎడ్లు, మేకలు, గొర్రెలు త్రాగునీటికి, మేతకు తీవ్ర సమస్యలుగా మారాయి. పశువులకు అవసరాలకు ఉపయోగపడేలా రాచకట్ట చెరువును సంరక్షించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని మనవి. అలాగే మహాసముద్రంకు సంబంధించిన భూములు కూడా వ్యవసాయ ఇతర పనులకు వాడుతున్నారు. వేణుగోపాల స్వామి టెంపుల్ సంబంధించిన ప్రభుత్వం భూమి కూడా రాజకీయ నాయకుల చేతుల్లో ఉన్నది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అలాంటి భూముల్లో వినియోగం ఉన్న ఉపయోగం లేని వ్యవస్థల మారింది. పట్టించుకునే వారే లేరు వ్యవస్థ బాగుపడేది ఎలా ప్రభుత్వ భూమి అంటే అందరికీ ఉపయోగపడేలా ఉండాలి కానీ కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి తీసుకొని వాళ్ల ఇష్టానుసారంగా సాగుకు ఉపయోగిస్తున్నారు. తక్షణమే వారికి సంబంధిత అధికారుల నుంచి నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకోగలరు. ఇప్పటివరకు కబ్జాలో ఉన్నటువంటి వాళ్లకు నోటీసులు ఇచ్చి గుడికి సంబంధించినటువంటి ఆదాయాన్ని సమకూర్చ న్యాయం చేకూర్చగలరని అలాగే మహాసముద్రం, పటేల్ చెరువు సంబంధించిన జాగలు కూడా ఇలాగే రైతులు వ్యవసాయానికి వాడుకోవడం కబ్జాకు గురి కావడం జరుగుతుంది. మూగజీవాలకు నీటిని, మేత సమస్యలను తీర్చడానికి ఈ భూముల వద్దకే వస్తాయి కాబట్టి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా జగదేవపూర్ మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు పనకంటి కరుణాకర్ రెడ్డి, రైతులు శంకర్, సవినియంగా సంబంధిత అధికారులను కోరడమైనది.

# ఇక చాలు, పోయి రంజీ జట్టుకు కోచ్‌గా పనిచేయ్



మాంటీ పనేసర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. గంభీర్ అభిమానులు ఆయనకు మద్దతుగా నిలుస్తుండగా, విమర్శకులు మాత్రం పనేసర్ చెప్పింది నిజమేనని అంటున్నారు. ఏది ఏమైనా, రాబోయే టెస్ట్ సిరీస్‌లలో గంభీర్ తన వ్యూహాలతో జట్టును గెలిపించి విమర్శకుల నోళ్లు మూయించాల్సి ఉంది.ఇక చాలు, పోయి రంజీ జట్టుకు కోచ్‌గా పనిచేయ్.. గంభీర్‌పై మాజీ ప్లేయర్ షాకింగ్ కామెంట్స్.. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పదవి చేపట్టినప్పటి నుంచి జట్టు ప్రదర్శనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మెరుగ్గా ఉన్నప్పటికీ, టెస్టుల్లో వరుస ఓటములు గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ గంభీర్‌కు ఒక వింతైన సలహా ఇచ్చారు. గంభీర్ ముందుగా రంజీ జట్టుకు కోచింగ్ ఇచ్చి రెడ్-బాల్ క్రికెట్‌పై పట్టు సాధించాలని ఆయన సూచించారు.టెస్టుల్లో ఎదురుదెబ్బలు.గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3తో వైట్‌వాష్‌కు గురైంది. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనలో కూడా భారత్ టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ ఓటముల నేపథ్యంలో గంభీర్ అనుసరిస్తున్న 'అగ్రెసివ్' విధానం టెస్ట్ క్రికెట్‌కు సరిపోతుందా లేదా అనే చర్చ మొదలైంది.సూర్యపై వేటు, గిల్‌కు నోఛాన్స్.. భారత టీ20 కెప్టెన్‌గా ఎవరంటే?మాంటీ పనేసర్ సలహా.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన మాంటీ పనేసర్, గంభీర్ నేరుగా జాతీయ జట్టుకు టెస్ట్ కోచ్‌గా వ్యవహరించడంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "టెస్ట్ క్రికెట్ అనేది వ్యూహాలతో కూడిన ఆట. గంభీర్ టీ20లలో మంచి ఫలితాలు సాధించి ఉండవచ్చు, కానీ రెడ్-బాల్ క్రికెట్‌లో కోచింగ్ అనుభవం వేరు. అతను ఏదైనా ఒక రంజీ ట్రోఫీ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తే, ఐదు రోజుల ఆటలో వ్యూహాలను ఎలా అమలు చేయాలో మరింత బాగా అర్థమవుతుంది" అని పనేసర్ పేర్కొన్నారు.అనుభవం లేకపోవడమే లోపమా?..గంభీర్ ఐపీఎల్‌లో మెంటార్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపాడు. అయితే అది కేవలం 20 ఓవర్ల ఫార్మాట్ మాత్రమే. దేశవాళీ క్రికెట్‌లో లేదా మరే ఇతర ఫార్మాట్‌లో పూర్తిస్థాయి కోచ్‌గా గంభీర్‌కు గతంలో అనుభవం లేదు. ఇదే విషయాన్ని పనేసర్ నొక్కి చెప్పాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆటగాళ్ల మానసిక స్థితిని, పిచ్ పరిస్థితులను అంచనా వేయడంలో గంభీర్ ఇంకా పరిణతి సాధించాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.బీసీసీఐ నిర్ణయంపై ఉత్కంఠ..వరుస ఓటముల నేపథ్యంలో బీసీసీఐ ఇప్పటికే గంభీర్‌తో సమీక్షా సమావేశాలు నిర్వహించింది. ఒకవేళ టెస్టుల్లో ఫలితాలు ఇలాగే ఉంటే, కేవలం పరిమిత ఓవర్లకే గంభీర్‌ను పరిమితం చేసి, టెస్టులకు విడిగా వీవీఎస్ లక్ష్మణ్ వంటి అనుభవం ఉన్న ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది.

# వామ్మో ఇదెక్కడి బాదుడు భయ్యో



ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ మరోసారి తన పవర్‌ను ప్రపంచానికి చాటిచెప్పాడు. బిగ్ బాష్ లీగ్ లో మెల్బోర్న్ స్టార్స్ తరపున ఆడుతూ, ఒక కళ్లు చెదిరే భారీ సిక్సర్‌తో చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే 150 సిక్సర్లు పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని మాక్స్‌వెల్ చేరుకున్నాడు.బిగ్ బాష్‌లో మాక్స్‌వెల్ ప్రభంజనం.. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత వినోదాత్మక బ్యాటర్లలో గ్లెన్ మాక్స్‌వెల్ ఒకరు. ఆస్ట్రేలియా దేశవాళీ టీ20 టోర్నీ అయిన బిగ్ బాష్ లీగ్‌లో మాక్స్‌వెల్ తన హవాను కొనసాగిస్తున్నాడు. మెల్బోర్న్ స్టార్స్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. క్రీజులోకి వచ్చినప్పటి నుంచే దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు.ఈ మ్యాచ్‌లో మాక్స్‌వెల్ కొట్టిన ఒక సిక్సర్ స్టేడియంలో ఉన్న ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. బౌలర్ విసిరిన బంతిని ఏకంగా 104 మీటర్ల దూరంలో ఉన్న స్టాండ్స్‌లోకి పంపాడు. ఈ భారీ హిట్టింగ్‌తో స్టేడియం మొత్తం మార్మోగిపోయింది. ప్రస్తుతం ఈ సిక్సర్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. మాక్స్‌వెల్ తన క్లాసిక్ రివర్స్ స్వీప్‌లు, లాంగ్ హిట్‌లతో బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.150 సిక్సర్ల మైలురాయి..ఈ అద్భుతమైన సిక్సర్‌తో మాక్స్‌వెల్ బిగ్ బాష్ లీగ్ చరిత్రలో 150 సిక్సర్లు పూర్తి చేసిన ఘనత సాధించాడు. బీబీఎల్ చరిత్రలో ఈ మైలురాయిని చేరుకున్న అతి కొద్దిమంది ఆటగాళ్ల జాబితాలో మాక్స్‌వెల్ చేరిపోయాడు. ఇప్పటికే వన్డేలు, అంతర్జాతీయ టీ20లలో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్న 'బిగ్ షో', ఇప్పుడు తన సొంత గడ్డపై జరుగుతున్న లీగ్‌లోనూ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాడు.మాక్స్‌వెల్ ఫామ్‌లో ఉండటం మెల్బోర్న్ స్టార్స్ జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్. కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా, ఫీల్డింగ్, బౌలింగ్‌లోనూ రాణిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా మాక్స్‌వెల్ ఇదే తరహాలో రెచ్చిపోతే, మెల్బోర్న్ స్టార్స్ ఈసారి టైటిల్ గెలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.గ్లెన్ మాక్స్‌వెల్ అంటేనే రికార్డుల వేట. 104 మీటర్ల సిక్సర్, 150 సిక్సర్ల రికార్డుతో ఆయన తన కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని జోడించుకున్నాడు. ఈ విధ్వంసం ఇలాగే కొనసాగాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# ఎదురులేని భారత్



తిరువనంతపురం: సొంతగడ్డపై శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం తిరువనంతపురం వేదికగా భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా.. 30 రన్స్ తేడాతో గెలుపొంది సిరీస్‌లో ఆధిక్యాన్ని 4-0కు పెంచుకుంది. మ్యాచ్‌లో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. 20 ఓవర్లకు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 221 రన్స్ చేసింది. ఓపెనర్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' స్మృతి మంధాన (48 బంతుల్లో 80, 11 ఫోర్లు, 3 సిక్సర్లు) తిరిగి ఫామ్‌లోకి రాగా షెఫాలీ వర్మ (46 బంతుల్లో 79, 12 ఫోర్లు, 1 సిక్స్) హ్యాట్రిక్ హాఫ్ సెంచరీతో కదం తొక్కింది.రిచా ఘోష్ (16 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్సులు) ధనాధన్ మెరుపులతో టీ20ల్లో భారత్.. తమ అత్యుత్తమ స్కోరును నమోదుచేసింది. ఇక ఛేదనలో లంక ధాటిగానే ఆడినా కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి ఒత్తిడికి గురైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 191 రన్స్ చేసింది. కెప్టెన్ చమారి ఆటపట్టు (37 బంతుల్లో 52, 3 ఫోర్లు, 3 సిక్సులు), హాసిని పెరీరా (33), ఇమేషా దులానీ (29) రాణించారు. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ (2/24), అరుంధతి రెడ్డి (2/42)కి తలా రెండు వికెట్లు దక్కాయి. సిరీస్‌లో ఆఖరిదైన ఐదో మ్యాచ్ ఈనెల 30న ఇదే వేదికలో జరుగుతుంది.పదివేల పరుగుల క్లబ్‌లో.ఈ మ్యాచ్‌లో స్మృతి మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 27 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో (మూడు ఫార్మాట్లలో కలిపి) పదివేల పరుగులు పూర్తిచేసిన నాలుగో క్రికెటర్‌గా (భారత్ నుంచి రెండో ప్లేయర్)గా రికార్డులకెక్కింది. మహిళా క్రికెట్‌లో ఈ ఘనతను అందుకున్నవారిలో మిథాలీ రాజ్ (314 ఇన్నింగ్స్‌ల్లో 10,868), న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బేట్స్ (343 ఇన్నింగ్స్‌ల్లో 10,652), ఇంగ్లండ్‌కు చెందిన చార్లెస్ ఎడ్వర్డ్స్ (316 ఇన్నింగ్స్‌ల్లో 10,273) మంధాన కంటే ముందున్నారు.అయితే ఈ నలుగురిలో అత్యంత వేగంగా పదివేల పరుగుల మైలురాయిని అందుకున్నది మాత్రం స్మృతి (280 ఇన్నింగ్స్‌ల్లోనే)యే కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్‌లో 3 సిక్సర్లు కొట్టిన ఆమె.. భారత్ తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక సిక్స్ (80)లు కొట్టిన హర్మన్‌ప్రీత్ రికార్డు (78)ను అధిగమించింది.సంక్షిప్త స్కోర్లుభారత్: 20 ఓవర్లలో 221/2 (స్మృతి 80, షెఫాలీ 79, షెహానీ 1/32, మధుశాని 1/40)బీశ్రీలంక: 20 ఓవర్లలో 191/6 (ఆటపట్టు 52, హాసిని 33, వైష్ణవి 2/24, అరుంధతి 2/42)

# కేవలం రూ.91 రీఛార్జ్‌తో 28 రోజుల వ్యాలిడిటీ డేటా కాలింగ్ అన్ని బెనిఫిట్స్!




జియో పోర్ట్‌ఫోలియోలో అనేక రీఛార్జ్ ప్లాన్‌లు ఉన్నాయి. కంపెనీ చౌక, ఖరీదైన ప్లాన్‌లను అందిస్తుంది. కానీ బ్రాండ్ కొన్ని ప్రత్యేకమైన ఎంపికలను కూడా అందిస్తుంది. అలాంటి ఒక ప్లాన్ గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్ తక్కువ ధరకు దీర్ఘకాల చెల్లుబాటు వ్యవధితో వస్తుంది. ఈ జియో ప్లాన్ ధర రూ.100 కంటే తక్కువ. జియో రీఛార్జ్ ప్లాన్ల జాబితాలో రూ.91 ప్లాన్ ఉంది. ఈ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది కాలింగ్, డేటా, వంటి ప్రయోజనాలను అందిస్తుంది.ఈ జియో ప్లాన్ 3 డేటాతో వస్తుంది. అయితే, మొత్తం చెల్లుబాటు వ్యవధిలో మీరు ఈ డేటాను ఒకేసారి పొందలేరు. బదులుగా కంపెనీ రోజుకు 100 %వీదీ% డేటాను అందిస్తోంది. అదనంగా 200 %వీదీ% డేటాను అందిస్తోంది. ఈ ప్లాన్ 28 రోజుల పాటు 2.8 డేటా, 200%వీదీ% అదనపు డేటాను అందిస్తుంది. మొత్తం చెల్లుబాటు కాలానికి కస్టమర్లకు అపరిమిత వాయిస్ కాలింగ్, 50 సందేశాలు కూడా లభిస్తాయి.శీతాకాలంలో ఈ కూరగాయను పండించండి.. తక్కువ ఖర్చుతో రెట్టింపు ఆదాయం!మీ వాష్ బేసిన్ ట్యాప్‌పై మొండి మరకలు పోవాలా? అద్భుతమైన ట్రిక్స్!డేటా పరిమితిని చేరుకున్న తర్వాత వినియోగదారులు 64 వేగంతో డేటాను పొందుతారు. ఈ జియో ప్లాన్ అందరు వినియోగదారులకు అందుబాటులో లేదని గమనించండి. కంపెనీ ఈ ప్లాన్‌ను ప్రత్యేకంగా జియోఫోన్ వినియోగదారుల కోసం ప్రారంభించింది. అందరికి అనుకుంటే పొరపాటే.మీరు జియోఫోన్ యూజర్ అయితేనే ఈ ప్లాన్ పొందవచ్చు. అయితే ఈ ప్లాన్ సాధారణ జియో యూజర్లకు అందుబాటులో లేదు. రెగ్యులర్ జియో యూజర్లు ఇతర ప్లాన్‌లను ప్రయత్నించాల్సి ఉంటుంది. జియో కొన్ని విలువైన ప్లాన్‌లను కూడా అందిస్తుంది. కంపెనీ రూ.189 ప్లాన్‌ను అందిస్తుంది. ఇది 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ 2%+దీ% డేటా, అపరిమిత కాలింగ్, రోజుకు 300 %ూమీూ%లను అందిస్తుంది. జియో ఫోన్ వినియోగదారులకు ఇది అత్యంత చౌకైన ఎంపిక.

# వినియోగదారులకు అలర్ట్ కొత్త ఏడాదిలో మారనున్న 10 కీలక మార్పులు!




సంవత్సరం జనవరిలో కేవలం తేదీ మార్పుకే పరిమితం కాదు. కొత్త సంవత్సరంతో బ్యాంకింగ్, జీతాలు, డిజిటల్ చెల్లింపులు, రైతులు, సాధారణ వినియోగదారులకు సంబంధించిన అనేక ముఖ్యమైన నియమాలు మారబోతున్నాయి. ఇవి మీ దైనందిన జీవితాన్ని, ఖర్చు ప్రణాళికను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు ఈ మార్పులను అమలు చేయడానికి సిద్ధమవుతున్నాయి. 2026 కొత్త సంవత్సరంలో కనిపించే 10 ప్రధాన మార్పులను అర్థం చేసుకుందాం.1. రుణ ఉపశమనం, %ఖీణ% నియమాలలో మార్పులు:కొత్త సంవత్సరం ప్రారంభంతో అనేక ప్రధాన బ్యాంకులు రుణ వడ్డీ రేట్లను తగ్గించాలని సూచించాయి. దీనివల్ల గృహ, వ్యక్తిగత రుణాలు సాపేక్షంగా చౌకగా మారవచ్చు. ఇంకా స్థిర డిపాజిట్ వడ్డీ రేట్లు కూడా మారతాయి. కొన్ని బ్యాంకులు మెరుగైన రాబడిని అందించవచ్చు. మరికొన్ని స్వల్ప తగ్గింపును అందించవచ్చు.2. 8వ వేతన సంఘం: ఉద్యోగులు, పెన్షనర్లకు ఆశ:2026 ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త తెస్తుంది. 8వ వేతన సంఘం జనవరి 1, 2026 నుండి అమలు చేయబడుతుందని భావిస్తున్నారు. దీనివల్ల జీతాలు, పెన్షన్లు, అలవెన్సులలో గణనీయమైన సవరణలు రావచ్చు. 8వ వేతన సంఘం కింద జీతాల పెంపుదల కోసం అధికారిక సంఖ్య ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం 20%-%35% పెరుగుదల సాధ్యమే. 7వ వేతన సంఘంలో ఫిట్‌మెంట్ కారకం 2.57 కాగా, 8వ వేతన సంఘంలో ఇది 2.4, 3.0 మధ్య ఉంటుందని అంచనా. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కూడా బకాయిలు అందుతాయని భావిస్తున్నారు.3. ఇప్పుడు పాన్-ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి:జనవరి 1, 2026 నుండి చాలా బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలకు పాన్, ఆధార్ లింక్ చేయడం తప్పనిసరి అవుతుంది. అలా చేయడంలో విఫలమైతే ఖాతా సంబంధిత సేవలు పరిమితం కావచ్చు లేదా నిలిపివేయవచ్చు.4. క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌లు ఇప్పుడు వేగం:క్రెడిట్ స్కోర్ అప్‌డేట్‌ల వేగాన్ని పెంచుతున్నారు. గతంలో స్కోర్ ప్రతి 15 రోజులకు అప్‌డేట్ అవుతుంది. ఇప్పుడు అది వారానికోసారి అప్‌డేట్ చేయవచ్చు. సకాలంలో చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు వేగంగా కనిపిస్తాయి. అలాగే రుణ ఆమోదం ప్రక్రియ మరింత ఖచ్చితమైనదిగా ఉంటుంది.5. ధరలు చౌకగా మారే అవకాశం.ఏకీకృత టారిఫ్ వ్యవస్థలో మార్పు గ్యాస్ ధరలపై ప్రభావం చూపవచ్చు. మీడియా నివేదికల ప్రకారం, కిలోపై భారీగానే తగ్గే అవకాశం ఉంది. కూడా తగ్గవచ్చు. ఇది వాహన యజమానులు, %బా+% వినియోగదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.6. డిజిటల్ చెల్లింపులపై కఠినమైన నియమాలు:డిజిటల్ మోసాలను అరికట్టడానికి, , మొబైల్ నంబర్లు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన నియమాలను కఠినతరం చేస్తారు. సిమ్ ధృవీకరణ, డిజిటల్ గుర్తింపుపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. ఇది ఆన్‌లైన్ మోసాల కేసులను తగ్గిస్తుంది.7. సోషల్ మీడియాలో వయోపరిమితులకు సన్నాహాలు:16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకంపై వచ్చే ఏడాది ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను ప్రవేశపెట్టవచ్చని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రతను పెంచడానికి వయస్సు ధృవీకరణ, తల్లిదండ్రుల నియంత్రణలు వంటి లక్షణాలను తప్పనిసరి చేయవచ్చు.8. పెట్రోల్-డీజిల్ వాహనాలపై కొత్త పరిమితులు:కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రధాన నగరాల్లో పాత లేదా వాణిజ్య పెట్రోల్-డీజిల్ వాహనాలపై ఆంక్షలు పెరగవచ్చు. ఇది క్యాబ్‌లు, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్ సేవలపై కూడా ప్రభావం చూపుతుంది.9. రైతుల కోసం అప్‌డేట్ నియమాలు:కొన్ని రాష్ట్రాల్లో వంటి పథకాల ప్రయోజనాలను పొందడానికి ఒక ప్రత్యేకమైన రైతు %×ణ% అవసరం కావచ్చు. పంట బీమా పథకంలో కూడా మార్పులు సాధ్యమే. అడవి జంతువుల వల్ల కలిగే నష్టాన్ని సకాలంలో నివేదించడం వల్ల కవరేజ్ లభిస్తుంది.10. గ్యాస్, ఇంధనం, పన్నులలో మార్పులు:ఎప్పటిలాగే , వాణిజ్య గ్యాస్, విమాన ఇంధన ధరలు జనవరి 1న సవరించబడే అవకాశం ఉంది. అదనంగా ముందుగా నింపిన కొత్త ఫారమ్ పన్ను దాఖలును సులభతరం చేస్తుంది. అయితే పరిశీలన, సమ్మతి మరింత కఠినంగా మారవచ్చు.

# మీ క్రెడిట్ కార్డును వాడుకోమని మీ ఫ్రెండ్‌కు ఇస్తున్నారా




ఇటీవలి ఆదాయపు పన్ను కేసు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఒక చార్టర్డ్ అకౌంటెంట్ ఒక వ్యక్తి క్రెడిట్ కార్డ్ లావాదేవీ కోసం ఆదాయపు పన్ను నోటీసు అందుకున్నట్లు నివేదించారు. ఈ కేసులో తన క్రెడిట్ కార్డుపై రూ.50 లక్షలకు పైగా ఖర్చు చేసినప్పటికీ, అతను ఎప్పుడూ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయలేదు. దర్యాప్తులో అతను తన క్రెడిట్ కార్డుతో తన స్నేహితుల ఖర్చులకు డబ్బులు చెల్లిస్తున్నాడని తేలింది. కార్డ్ రివార్డులు, క్యాష్‌బ్యాక్ సంపాదించడానికి అతను ఇలా చేశాడు, దీనిని సాధారణంగా కార్డ్ రొటేషన్ అని పిలుస్తారు. అయితే వ్యవస్థ ఎటువంటి సంబంధిత ఆదాయం లేకుండా ఇంత పెద్ద ఖర్చును గుర్తించినప్పుడు, ఆదాయపు పన్ను శాఖ అనుమానం వ్యక్తం చేసి దర్యాప్తు కోసం విషయాన్ని తన కస్టడీలోకి తీసుకుంది. ఆ ఖర్చును సోర్స్ చేయలేదని భావించి ఆదాయపు పన్ను శాఖ డిమాండ్ నోటీసు జారీ చేసింది.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ చెల్లింపులకు సంబంధించిన ఈ నోటీసులు సర్వసాధారణం అవుతున్నాయి. సాధారణంగా కొనుగోళ్లపై రివార్డులుగా పొందిన డిస్కౌంట్‌లపై పన్ను ఉండదు, కానీ క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులను డబ్బుగా మార్చి, విలువ ఒక సంవత్సరంలో రూ.50,000 దాటితే, అవి పన్నుకు లోబడి ఉండవచ్చు. ఆడిట్ సమయంలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను సమర్పించినప్పుడు, వాటిపై పెద్ద క్యాష్‌బ్యాక్‌లు కనిపించడం కూడా పన్ను ఆందోళనలను రేకెత్తిస్తుంది.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ చెల్లింపులకు సంబంధించిన ఈ నోటీసులు సర్వసాధారణం అవుతున్నాయి. సాధారణంగా కొనుగోళ్లపై రివార్డులుగా పొందిన డిస్కౌంట్‌లపై పన్ను ఉండదు, కానీ క్యాష్‌బ్యాక్ లేదా రివార్డులను డబ్బుగా మార్చి, విలువ ఒక సంవత్సరంలో రూ.50,000 దాటితే, అవి పన్నుకు లోబడి ఉండవచ్చు. ఆడిట్ సమయంలో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లను సమర్పించినప్పుడు, వాటిపై పెద్ద క్యాష్‌బ్యాక్‌లు కనిపించడం కూడా పన్ను ఆందోళనలను రేకెత్తిస్తుంది.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 285 ప్రకారం.. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సంవత్సరానికి రూ.10 లక్షలకు పైగా జరిగే పెద్ద లావాదేవీలను పన్ను శాఖకు నివేదించాలి. ఇందులో క్రెడిట్ కార్డ్ రూ.10 లక్షలకు పైగా జరిగే పెద్ద లావాదేవీలను పన్ను శాఖకు నివేదించాలి. ఇందులో క్రెడిట్ కార్డ్ చెల్లింపుల వివరాలు ఉంటాయి, ఖర్చు ప్రత్యేకతలు కాదు. దీని అర్థం మీరు స్నేహితుడికి చెల్లింపు చేసినప్పటికీ, అది మీ కి లింక్ చేయబడి ఉంటుంది. మీరు వేరే విధంగా నిరూపించకపోతే ఆ ఖర్చు మీదేనని శాఖ భావిస్తుంది.

# హద్దులు దాటిన అభిమానం



కోలీవుడ్ స్టార్ హీరో తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత దళపతి విజయ్ అభిమానుల అత్యుత్సాహంతో జారి కిందపడ్డారు. మలేసియా లో జరిగిన 'జన నాయగన్' ఆడియో లాంఛ్ అనతంర ఆదివారం రాత్రి మలేషియా నుంచి తిరిగి వచ్చిన విజయం చెన్నైకి వచ్చారు. అయితే విజయ్‌కి స్వాగతం పలికేందుకు చెన్నై విమానాశ్రయంకి భారీ సంఖ్యలో అభిమానులు పోటెత్తారు. పోలీసులు వారిని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ వారంతా ఒక్కసారిగా గుమికూడటంతో విజయ్ కిందపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో సెలబ్రిటీల భద్రత, బహిరంగ ప్రదేశాలలో అభిమానుల అత్యుత్సాహంపై మరోసారి చర్చకు దారి తీసింది. అసలేం జరిగిందం హీరో విజయ్ భారీ భద్రత నడుమ ఎయిర్ పోర్టు నుంచి బయటకు వస్తుండగా అధిక సంఖ్యలో అభిమానులు ఒక్కసారిగా ఆయన వద్దకు దూసుకువచ్చారు. విజయ్ కారు వద్దకు వెళ్తున్న సమయంలో అభిమానులు తోసుకుంటూ ముందుకు రావడంతో జారి కింద పడిపోయాడు. భద్రతా సిబ్బంది వెంటనే అతనికి సహాయం చేయడానికి పరుగెత్తారు. విజయ్‌ని పైకి లేపి, సురక్షితంగా కారులో ఎక్కించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నార%నిరుద్యోగులకు అలర్ట్.. రైల్వేలో 22,000 గ్రూప్ డి ఉద్యోగాలుడిసెంబర్ 27న కౌలాలంపూర్‌లో జరిగిన జననాయగన్ ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన తర్వాత దళపతి విజయ్ మలేషియా నుంచి తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమం వేలాది మంది అభిమానులను ఆకర్షించింది. అందుకు కారణం.. ఈ ఈవెంట్‌లో విజయ్ సినిమా నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు ప్రకటించడమే. ఇకపై ప్రజా జీవితానికి, రాజకీయాలకు పూర్తిగా అంకితం అవుతున్నానని చెప్పడంతో ఫ్యాన్స్ భావోద్వేగానికి గురయ్యారు. తాను సినిమాల్లోకి అడుగుపెట్టినప్పుడు ఇక్కడ ఒక చిన్న ఇసుక ఇల్లు కట్టుకోవాలని అనుకున్నానని, కానీ అభిమానులు తనకు రాజభవనం నిర్మించారని అన్నారు. అభిమానులు తనకు కోట నిర్మించడంలో సహాయం చేసారు. అందుకే తాను వారి తరపున నిలబడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. నా కోసం అన్నీ వదులుకున్న అభిమానుల కోసం నేను సినిమానే వదులుకుంటున్నానని జననాయగన్ మువీ ఆడియో లాంచ్ ఈవెంట్‌లో విజయ్ ప్రకటించారు.

## ఆ స్టార్ హీరో సినిమాపై అక్కినేని కోడలి ప్రశంసల జల్లు



తెలుగమ్మాయే అయినా తన అందం, అభినయంతో నేషనల్ వైడ్ గా గుర్తింపు తెచ్చుకుంది శోభిత ధూళిపాళ్ల. హిందీ సినిమాలు, వెబ్ సిరీసుల్లో విభిన్నమైన పాత్రలు పోషించి బాగా పాపులర్ అయ్యింది. ఇదే క్రమంలో అక్కినేని అందగాడు నాగ చైతన్యతో ప్రేమలో పడింది. గతేడాది పెద్దల సమక్షంలో ఇద్దరూ పెళ్లిపీటలెక్కారు. వివాహం తర్వాత కొద్దిగా గ్యాప్ తీసుకున్న ఈ అందాల తార మళ్లీ సినిమాలతో బిజీగా ఉంటోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే శోభిత తాజాగా ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. గత కొన్ని రోజులుగా ఇండియన్ బాక్సాఫీస్ ను షేక్ చేస్తోన్న ధురంధర్ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించింది. 'వావ్.. వావ్.. వావ్. .ఉత్కంఠ భరితమైనది. మైండ్ బ్లోయింగ్. స్ఫూర్తిదాయకం. మిగతా వాటిలా కాదు. సుప్రీమ్!! ఆదిత్య, రణ్ వీర్ అదరగొట్టారు.. సారా అర్జున్ ఎంత ప్రతిభ, ఏం అందం' అని రాసు కొచ్చింది. చివరిలో తన పోస్టుకు సెల్యూట్ చేస్తున్న ఎమో జీలతో పాటు నమస్కారం చేస్తున్న, హార్ట్ సింబల్స్ ఎమో జీలను జోడించింది.ప్రస్తుతం శోభిత ధూళిపాళ్ల ఇన్ స్టా గ్రామ్ స్టోరీ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. దీన్ని చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. కాగా ధురంధర్ సినిమా ఇప్పటికే రూ. 1000 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. తద్వారా ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమా గా రికార్డుల కెక్కింది. అంతేకాదు మన దేశంలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో టాప్ 9 స్థానాన్ని సొంతం చేసుకుంది. డిసెంబర్ 05న రిలీజైన ఈ సినిమాకు ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. కాబట్టి రాబోయే రోజుల్లో ధురంధర్ దాటికి మరిన్ని బాక్సాఫీస్ రికార్డులు బద్దలైపోయే అవకాశముంది.

# సల్మాన్‌ఖాన్ బర్త్‌డే వేడుకల్లో 'పెద్ది' సందడి

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. ముంబై సమీపంలోని పన్వేల్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌కు బాలీవుడ్, టాలీవుడ్‌తో పాటు క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సల్మాన్ పుట్టినరోజు వేడుకల్లో చరణ్ పాల్గొనడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.నీ మొగుడికి చూపించుకో.. మగాళ్లందరికీ ఎందుకు.. అనసూయపై రెచ్చిపోయిన కాంగ్రెస్ మహిళా నేతఈ సెలబ్రేషన్స్‌లో రామ్ చరణ్ సింపుల్ అయినా క్లాసీ లుక్‌లో అదరగొట్టారు. సాఫ్ట్ కలర్స్‌తో కూడిన క్లీన్ అవుట్‌ఫిట్‌లో నేచురల్ స్టైల్‌తో కనిపించిన చరణ్, తన స్వాగ్‌తో ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచారు. ముఖ్యంగా సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ, బాబీ డియోల్ కలిసి దిగిన ఫోటో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. సినిమా, క్రికెట్ రంగాలకు చెందిన దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. "లెజండ్స్ ఇన్ వన్ ఫ్రేమ్" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఆమె క్రెడిట్ నాకు అవసరం లేదు.. నటి ప్రగతి కామెంట్స్‌కు వేణుస్వామి కౌంటర్‌సల్మాన్ ఖాన్ స్వయంగా బైక్ నడుపుతూ ఫామ్‌హౌస్‌కు రావడం ఈ వేడుకలకు మరింత జోష్ తీసుకొచ్చింది. అలాగే చాలా రోజుల తర్వాత రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ ఒకే వేదికపై కలిసి కనిపించడంతో ఈ ఈవెంట్ మరింత ప్రత్యేకంగా మారింది. సల్మాన్%–%చరణ్ మధ్య ఉన్న స్నేహబంధం ఈ వేడుకలో స్పష్టంగా కనిపించిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. మెగా ఫ్యామిలీతో సల్మాన్ ఖాన్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలు మరోసారి హైలైట్ అయ్యాయి.ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో చరణ్ మాస్‌కు నచ్చే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని గ్లింప్స్, పోస్టర్లని బట్టి చూస్తే తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన అప్‌డేట్స్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేశాయి. దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది 'గేమ్ ఛేంజర్'తో నిరాశపరిచిన చరణ్ 'పెద్ది'తో పాన్ ఇండియా స్థాయిలో చరణ్ సత్తా చాటుతాడన్న నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.



## ప్రభాస్ కంటే ముందు ఆ స్టార్ హీరోతో సినిమా చేయాల్సింది.





టాలీవుడ్ లో తక్కువ సమయంలోనే క్రేజ్ తెచ్చుకున్న దర్శకుల్లో మారుతి ఒకరు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మారుతి. ఈ సినిమా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు మారుతి. ఈ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. హీరోల ఇమేజ్ కంటే కథకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని, ప్రేక్షకుడిగా తాను ఒక హీరోని ఎలా చూడాలనుకుంటానో అదే సినిమాలో చూపిస్తానని.. ఈ విధానం కొందరికి నచ్చవచ్చు, కొందరికి నచ్చకపోవచ్చు అన్నారు మారుతి.తన విజయవంతమైన చిత్రం మహానుభావుడు వెనుక ఉన్న ఆలోచనను పంచుకున్నారు. 2012-13లో ఒక %ాజణ% ఉన్న వ్యక్తి వైరస్ కారణంగా ప్రేమలో ఎలా ఇబ్బంది పడతాడు అనే ఆలోచనతో మొదలైందని, అయితే ఆ తర్వాత కథను విలేజ్ నేపథ్యానికి మార్చి శర్వానంద్ మాస్ అప్పీల్‌ను పెంచడానికి ఉపయోగపడిందని అన్నారు మారుతి. సాయి ధరమ్ తేజ్ తో ప్రతిరోజు పండగే సినిమా గురించి మాట్లాడుతూ.. చిత్రలహరి తర్వాత ఫ్లాప్‌లతో సతమతమవుతున్న తేజ్ కు, ఆయన వ్యక్తిత్వానికి సరిపోయే మంచి ఫ్యామిలీ ఓరియెంటెడ్ కథ చెప్పాలని భావించి, ప్రతిరోజు పండగే పాయింట్‌ను చెప్పినట్లు తెలిపారు మారుతి. తేజ్ వ్యక్తిత్వం, ఇతరులను గౌరవించే స్వభావం, తన తండ్రి ఆసుపత్రిలో ఉన్నప్పుడు శర్వానంద్ చేసిన సహాయాన్ని గుర్తు చేసుకున్నారు మారుతి.పెద్ద హీరోలతో సినిమా చేయడానికి ఎక్కువ సమయం ఎందుకు తీసుకున్నారో మారుతి వివరించారు. మిడ్‌రేంజ్ హీరోలతో పనిచేసి, తనను స్థాయికి వెళ్లాలని భావించానని అన్నారు మారుతి. అల్లు అర్జున్ తో ఒక సినిమాకు సంబంధించిన ఫస్ట్ హాఫ్ నచ్చినప్పటికీ, సుకుమార్ పుష్ప ప్రాజెక్ట్ రావడంతో అది వాయిదా పడిందని, తాను వేచి ఉండకుండా వెంటనే ప్రతిరోజు పండగే కథతో ముందుకు వెళ్ళానని చెప్పారు. ఖాళీగా ఉండటం ఇష్టం లేదని, దివంగత దర్శకుడు కోడి రామకృష్ణగారిలా తాను ఎప్పుడూ పనిలోనే బిజీగా ఉంటానని అన్నారు . పక్కా కమర్షియల్ సినిమా గురించి మాట్లాడుతూ, ఫలితాలు ప్రతికూలంగా ఉన్నప్పుడు కేవలం ఒక్క రోజు మాత్రమే నిరుత్సాహం ఉంటుందని, కొత్త పాయింట్ దొరికిన వెంటనే తిరిగి శక్తి వస్తుందని అన్నారు మారుతి. ముఖ్యంగా సినిమా సెకండ్ ఆఫ్, క్లైమాక్స్ పై పూర్తి అవగాహన లేకుండా షూటింగ్‌కు వెళ్లడం అనేక సమస్యలకు దారితీస్తుందని, తన గత చిత్రాలైన బాబు బంగారం, కొత్త జంట, శైలజారెడ్డి అల్లుడు, పక్కా కమర్షియల్ ల విషయంలో ఇలాంటి పొరపాట్లు జరిగాయని అన్నారు మారుతి.

## వెజిటేరియన్‌గా మారిన గ్లామర్ డాల్

అయితే ఈ ముద్దుగుమ్మ ఇటీవలే తన జీవనశైలిలో ఒక కీలక మార్పు చేసుకుంది. గతంలో మాంసాహారం ఇష్టపడే ఈ భామ, ఇప్పుడు పూర్తిగా శాకాహారిగా మారిపోయింది. కేవలం మొక్కల ఆధారిత ఆహారాన్ని మాత్రమే తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ మార్పు వల్ల తన శరీరంలో కొన్ని ఆశ్చర్యకరమైన, వింతైన మార్పులు చోటు చేసుకున్నాయని ఆమె వెల్లడించింది.ఆ వింత మార్పులు ఏంటి?జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తాజా ఇంటర్వ్యూలో వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆమె వెజిటేరియన్‌గా మారిన తర్వాత తన ఆరోగ్య సమస్యలన్నీ మాయమయ్యాయి. ముఖ్యంగా చాలా ఏళు ్లగా ఆమెను వేధిస్తున్న 'అడల్ట్ ఆక్నే' (పెద్దవారిలో వచ్చే మొటిమలు) సమస్య పూర్తిగా తగ్గిపోయింది. ఎప్పుడూ చర్మంపై వచ్చే మొటిమలతో ఇబ్బంది పడే ఆమెకు, శాకాహారం ఒక వరంగా మారిందని తెలిపింది. ఇక రెండో మార్పు ఏంటంటే, ఆమె బరువులో హెచ్చుతగ్గులు ఆగిపోయాయి. సాధారణంగా చాలామందికి బరువు అప్పుడప్పుడు పెరగడం, తగ్గడం జరుగుతుంటుంది. కానీ శాకాహారిగా మారిన తర్వాత ఆమె బరువు స్థిరంగా ఉంటోందని చెప్పింది ఈ బ్యూటీ.ప్రోటీన్ కోసం ఏం తింటున్నారంటే..కేవలం మొటిమలే కాకుండా, కడుపు ఉబ్బరం సమస్య నుంచి కూడా ఆమెకు విముక్తి లభించింది. చాలామంది శాకాహారులుగా మారితే శరీరానికి కావాల్సిన ప్రోటీన్ అందదని భావిస్తుంటారు. కానీ ఈ బ్యూటీ ఆ వాదనను కొట్టిపారేసింది. బీన్స్, టోఫు, వివిధ రకాల కూరగాయల ద్వారా తనకు కావాల్సిన ప్రోటీన్ పుష్కలంగా అందుతుందని ఆమె పేర్కొంది. ఒకవేళ అదనపు ప్రోటీన్ అవసరమైతే వీగన్ ప్రోటీన్ షేక్స్ తీసుకుంటానని స్పష్టం చేసింది.జిమ్ లో కఠినమైన వర్కౌట్లు చేసే ఆమెకు ఈ ప్లాంట్ బేస్డ్ డైట్ ఎంతో శక్తిని ఇస్తోందట. ప్రస్తుతం ఈ గ్లామర్ క్వీన్ చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేవలం ఆహారపు అలవాట్లు మార్చుకోవడం వల్ల చర్మ సౌందర్యం, ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె నిరూపించింది. శాకాహారం వైపు అడుగులు వేయాలనుకునే వారికి ఆమె ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది. తన అనుభవాలను పంచుకుంటూ, వెజిటేరియన్ లైఫ్ స్టైల్ వల్ల తన జీవితం ఎంత హాయిగా సాగుతుందో వివరించింది.





## సందీప్ కిషన్ బంపరాఫర్

క్రిస్మస్ సందర్భంగా తెలుగులో చాలా సినిమాలు రిలీజయ్యాయి. రోషన్ ఛాంపియన్, ఆది సాయి కుమార్ శంభాల, శివాజీ దండోరా, ఈషా, పతంగ్, బ్యాడ్ గర్ల్స్, పతంగ్ ఇలా దాదాపు అరడజను సినిమాలు ఇప్పుడు థియేటర్లలో సందడి చేస్తున్నాయి. దాదాపు అన్ని సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో ఈ చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లే వస్తున్నాయి. అయితే ఇందులో పతంగ్ మూవీ చాలా డిఫరెంట్ గా ఉంది. హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతిని, గాలిపటాల పండుగ నేపథ్యంలో సాగే ఈ సినిమా యూత్ ను బాగా ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఈ సినిమా కోసం థియేటర్లకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్న సినిమా అయిన పతంగ్ ను మరింత ప్రమోట్ చేసేందుకు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ ముందుకొచ్చాడు. ఈ మూవీ చూసే వారికోసం ఒక బంపర్ ఆఫర్ ప్రకటించారు. అదేంటంటే.. పతంగ్ చూసేందుకు తానే స్వయంగా 500 టిక్కెట్లను ఉచితంగా ఇస్తున్నట్లు వెల్లడించాడు.ఉచిత టికెట్లత పాటు మూవీ లవర్స్ కు మరో ఆఫర్ కూడా ఇచ్చాడు సందీప్. అదేంటంటే.. సినిమా చూసిన ఆడియెన్స్ కడుపునిండా భోజనం చేసేందుకు ఒక మంచి అవకాశం ఇచ్చాడు.. 'పతంగ్' సినిమా టికెట్ చూపించిన వారికి తెలుగు రాష్ట్రాల్లోని అతడి ప్రసిద్ధ 'వివాహ భోజనంబు' రెస్టారెంట్లలో బిల్లుపై 20 శాతం ఫ్లాట్ డిస్కౌంట్ లభించనున్నట్లు తెలిపాడు. సినిమా చూసిన ప్రేక్షకులు ఫిజికల్ టికెట్ లేదా ఆన్‌లైన్ బుకింగ్ స్క్రీన్ షాట్ చూపిస్తే చాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794